ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 09, సెప్టెంబర్ 2026 16 పేజీలు



## ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి..

### రీ సర్వేను గడువులోగా పూర్తి చేయాలి: కలెక్టర్

**కొత్తగూడెం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**
భూ రీ సర్వేను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ నుంచి తహసీల్దార్లు, సర్వే, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మండలాల వారీగా

16వ పేజీలో...

## గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి ప్రతిపాదిత..
# స్థలాల పరిశీలన

**రెండు రోజులుగా ఏఏఐ సాంకేతిక బృందం క్షేత్రస్థాయి పరిశీలన..**
**పరిశీలన వివరాలను కలెక్టర్‌కు వివరించిన బృంద సభ్యులు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కు చెందిన సాంకేతిక నిపుణుల బృందం రెండు రోజులుగా జిల్లాలోని ప్రతిపాదిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, విమానాశ్రయ ఏర్పాటుకు అనుకూలతపై వివిధ సాంకేతిక అంశాలను అధ్యయనం చేస్తోంది. మంగళవారం ములకలపల్లి మండలం తిమ్మంపేటలో జరుగుతున్న సాంకేతిక పరిశీల నను ఏఏఐ బృంద సభ్యులతో కలసి జిల్లా కలెక్టర్





16వ పేజీలో...



## గోదావరి, సాగర్ జలాలను తాగునీటి..
# అవసరాలకు వినియోగించాలి

**వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నీటి ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షించాలి**

**జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి**

**కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహంపై నిరంతరం అప్రమత్తం గా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:**
సాగర్, గోదావరి జలాలను తాగునీటి అవసరాలకు వినియోగించాలని ప్రాధాన్యతతో కాపాడుకోవాలని, రైతులు నీటి అవసరమున్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని పల్లెగూడెం ఎన్ఎస్పీ



16వ పేజీలో...



## గణేష్ ఉత్సవాల్లో నిబంధనలు తప్పనిసరి..
## ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలి
### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**
ప్రజలందరూ గణపతి నవరాత్రి ఉత్స వాలను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో, శాంతియుత ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్

## క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.రామారావు

**ఖమ్మం వైద్య విభాగం,సెప్టెంబర్8(ప్రభాతవార్త)**
ఖమ్మం జిల్లా వ్యాప్తం గా ఉన్న ఏ ప్రైవేట్ హాస్పిటల్ అయినా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. రామారావు అన్నారు. మంగళవారంనగరంలోని యలమద్ది ఆసుపత్రిని మంగళవారం జిల్లా వైద్య,



16లో...

# వెలగని వీధి దీపాలు..
# అంధకారంలో ఎన్‌కె నగర్ పంచాయతీ!

## కార్యదర్శి నిర్లక్ష్యం.. విష కీటకాల భయంతో వణికిపోతున్న జనం

**చుంచుపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:**
ఎం.కే. నగర్ పంచాయతీ పరిధిలో పాలన పూర్తిగా గాలికొదిలేశారు. గత నెల రోజులుగా వీధి దీపాలు వెలగక గ్రామం పూర్తిగా అంధకారం లో కూరుకుపోయింది. సాయంత్రం 6 దాటిం దంటే చాలు గ్రామంలోని ప్రధాన వీధులన్నీ కటిక చీకటితో నిండిపోతున్నాయి. ప్రజలు భయంతో ఇళ్లలోనే ఉండిపోతుంటే, పంచాయతీ కార్యదర్శి మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహ రిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు.

**అధికారుల అలసత్వానికి నిదర్శనం..**
గ్రామంలో నిత్యం పర్యవేక్షించి, కనీస సౌక ర్యాలు కల్పించాల్సిన పంచాయతీ కార్యదర్శి, విధుల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని స్పష్టమ వుతోంది. వీధి దీపాల నిర్వహణ అనేది కార్య దర్శి ప్రత్యక్ష బాధ్యత. బల్బులు పోవడం, వైర్లు తెగిపోవడం, టైమర్లు చెడిపో వడం వంటివి రోజూ చెక్ చేయాలి. కానీ నెల రోజులుగా గ్రామం చీకట్లో ఉన్నా ఒక్కసారి కూ డా ఫీల్డ్ విజిట్ చేయలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**ప్రజల ప్రాణాలతో చెలగాటం..**
వీధి దీపాలు లేకపోవడంతో: చీకటిని ఆసరాగా చేసుకుని పాములు, తేళ్లు, విష కీటకాలు నేరుగా ఇళ్లలోకి, వీధుల్లోకి వస్తున్నాయి. రోడ్లపై గుంతలు, డ్రైనేజీలు కనిపించక వృద్ధులు, మహిళలు, చిన్నారులు కిందపడి గాయాలపాల వుతున్నారు. చీకటిని అదునుగా చేసుకుని దొంగతనాలు, మద్యం సేవించడం వంటి



అసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోయాయని మహిళలు ఆందోళన చెందుతున్నారు.

**పంచాయతీకి నిధులు ఎక్కడి నుండి వస్తున్నాయి? అవి ఏమవుతున్నాయి?**
ప్రజల నుండి క్రమం తప్పకుండా పన్నులు వసూలు చేస్తున్న పంచాయతీకి నిధులకు కొదవే లేదు. అయినా వీధి దీపాలకు బల్బులు వేయడానికి డబ్బులు లేవనడం సిగ్గుచేటు...

**ఎన్.కె. నగర్ పంచాయతీకి వచ్చే నిధులు ఇవే:..**
1. 15వ ఆర్థిక సంఘం నిధులు : కేంద్రం నుండి ప్రతి ఏటా గ్రామ అభివృద్ధికి, వీధి దీపాలు, తాగునీరు, పారిశుద్ధ్యం కోసం లక్షల్లో వస్తాయి. 2. రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుండి. 3. సొంత ఆదాయం: ఇంటి పన్నులు, నీటి పన్నులు, లేఅవుట్ ఫీజులు,



దుకాణాల అద్దెలు, బిల్డింగ్ పర్మిషన్ ఫీజుల ద్వారా లక్షల్లో వసూలు. 4. ఉపాధి హామీ) నిధులు, సీసీ రోడ్ల నిధులు. ఈ నిధులన్నీ వీధి దీపాల నిర్వహణకు, కరెంట్ బిల్లులు కట్టడానికి, బల్బులు కొనడానికి ఉపయోగించాలి. కానీ నెలల తరబడి బిల్లులు కట్టకపోవడం, నిర్వహణ చేయకపోవడం వల్లే ఈ దుస్థితి. వచ్చిన నిధులు ఏమవుతున్నాయో, ఎక్కడ ఖర్చు పెడుతున్నారో చెప్పాలని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారి , డీఎల్‌పీవో లు జోక్యం చేసుకుని, ఎన్ కె . నగర్ పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంపై విచారణ జరిపి, తక్షణమే లినిదీ వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.





## ఐలు కొత్తగూడెం జిల్లా కోర్టు కమిటీ ఎన్నిక

**కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**
ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) కొత్తగూడెం జిల్లా కోర్టు కమిటీ జనరల్ బాడీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కటకం పుల్లయ్య, అధ్యక్షులుగా రావిలాల రామారావు, ప్రధాన కార్యదర్శిగా కిలారు పురుషోత్తంరావు, కోశాధికారిగా దూళిపాల రవికుమార్ ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులు న్యాయవాదుల సమస్యల పరిష్కారంతో పాటు న్యాయవృత్తి గౌరవాన్ని కాపాడేందుకు కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశానికి ప్రధాన వక్తగా ఐలు జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్ మక్కడ్ హాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు. న్యాయవాదుల హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేయాలని సూచించారు.

## సింగరేణి ప్రాంత పేదలకు జీవో 76తో ఇందిరమ్మ ఇళ్లు

### అసెంబ్లీలో మంత్రి పొంగులేటి హామీ.. హర్షం వ్యక్తం చేసిన ఎండీ రజాక్

**రుద్రంపూర్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**



సింగరేణి బొగ్గు గనుల ప్రాంతాల్లో నివ సిస్తున్న అర్హులైన నిరు పేదలకు జీవో నంబర్ 76 ఆధారంగా ఇందిర మ్మ ఇళ్లు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివా స్‌రెడ్డి అసెంబ్లీలో హా మీ ఇవ్వడంపై హర్షం వ్యక్తమవు తోంది. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడె ంట్ ఎండీ. రజాక్ మాట్లాడుతూ సింగరేణి ప్రాంత పేదల గృహ అవసరాలను గుర్తించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. అసెంబ్లీలో హామీ ఇచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ విద్యుత్ అవసరాలకు సింగరేణి భరోసా

**కొత్తగూడెం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**
తెలంగాణ విద్యుత్ అవసరాలకు సింగరేణి ప్రాధాన్యం ఇస్తోంది. ఇతర రాష్ట్రాల నుంచి బొగ్గుకు డిమాండ్ ఉన్నప్పటికీ స్వరాష్ట్ర అవసరా లకే సింహభాగం సరఫరా చేస్తోంది. ఆగస్టులో విద్యుత్ రంగానికి 40.51 లక్షల టన్నుల బొగ్గు సరఫరా చేయగా, అందులో 36.26 లక్షల టన్నులు తెలంగాణ విద్యుత్ కేంద్రాలకే అందిం చింది. తెలంగాణ జెన్‌కోకు 20.16 లక్షల టన్ను లు, రామగుండం ఎన్‌టీపీసీకి 7.28 లక్షల టన్నులు, ఎన్‌టీపీసీ తెలంగాణకు 4.15 లక్షల టన్నులు, సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (జైపూర్)కు 4.65 లక్షల టన్నుల బొగ్గును సరఫరా చేసింది.

రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు నిరంతరాయంగా బొగ్గు అందేలా ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేపట్టింది. ఇతర రాష్ట్రాల నుంచి మిలియన్ల టన్నుల బొగ్గు కోసం వినతులు వస్తున్నప్పటికీ, వాణిజ్య ప్రయోజనాల కంటే తెలంగాణ విద్యుత్ అవసరాలకే సింగరేణి తొలి ప్రాధాన్యం ఇస్తోందని సంస్థ తెలిపింది. ఒడిశాలోని నైనీ బొగ్గు గని నుంచి కూడా రాష్ట్రంలోని విద్యుత్ కేంద్రాలకు బొగ్గు తరలిస్తోంది.

## సింగరేణిలో దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### అన్ని ఏరియాల సెక్యూరిటీ అధికారులతో సమీక్ష సమావేశం

**కొత్తగూడెం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**
సింగరేణి సంస్థలో భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని జీఎం (పర్సనల్), వెల్ఫేర్, సీఎస్ఆర్ అండ్ సెక్యూరిటీ అజయ్ కుమార్ సూచించారు. మంగళవారం కార్పొరేట్ ఎస్‌అండ్‌పీసీ కార్యాలయంలో అన్ని ఏరియాల సెక్యూరిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దొంగతనాల నివారణ, సింగరేణి స్థలాలు, క్వార్టర్ల ఆక్రమ ఆక్రమణల నియంత్రణ, సెక్యూరిటీ సిబ్బంది కొరత, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది వేతన రికార్డుల నిర్వహణ, ఎంటీఎఫ్, ఏసీటీఎస్,





ఇంటెలిజెన్స్ విభాగాల పనితీరు తదితర అంశాలపై చర్చించారు. స్క్రాప్ యార్డుల్లో భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో చీఫ్ సెక్యూరిటీ అధికారి పి. బాలరాజు, కార్పొరేట్ ఏరియా సెక్యూరిటీ అధికారి ఎండీ. జాకీర్ హుస్సేన్, అన్ని ఏరియాల సెక్యూరిటీ అధికారులు పాల్గొన్నారు.

## తిరస్కరించిన ఓట్లను పునరుద్ధరించుకోవాలి

### పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) లో తిరస్కరించిన ఓట్లను పునరుద్ధరించు కునేందుకు అర్హులైన ఓటర్లు అవకాశం సద్విని యోగం చేసుకోవాలని పాల్వంచ సొసైటీ అధ్యక్షు లు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సూచించారు. పాత పాల్వంచలోని 78, 79, 80, 81 పోలింగ్ బూత్‌ల పరిధిలో బీఎల్‌ఓలు నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కార్పొరేటర్లు కొత్వాల విమలాదేవి, గుర్రం వెంకటే శ్వర్లు (జీవీఆర్)తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఓటు హక్కు ఎంతో పవిత్రమైనదని, ఎన్నికల సంఘం అభ్యంతరాలు, ఫిర్యాదుల గడువును అక్టోబర్ 7 వరకు పొడిగించినందున అర్హులైన వా రు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరా రు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, బీఎల్ ఓలు, బీఎల్‌ఏలు, స్థానికులు పాల్గొన్నారు.

## తాతా మధును బర్తరఫ్ చేయాలి

### కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**



అసెంబ్లీ స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ పాల్వంచ అంబేద్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు. తాతా మధు దిష్టిబొమ్మను ఊరేగించి, రాస్తారోకో నిర్వహిస్తూ బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధును వెంటనే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు విమర్శలకు దిగుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితకుమారి, కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల వాహన తనిఖీల్లో చిక్కిన బైక్ దొంగ

## నాలుగు బైక్‌లు రికవరీ

**భద్రాచలం క్రైమ్ ,ప్రభాతవార్త:**

భద్రాచలం పట్టణంలో గత కొంత కాలంగా వరుసగా మోటార్ సైకిళ్ళ దొంగతనాలు జరుగుతున్నట్లుగా పిర్యాదులు అందగా, అట్టి పిర్యదులపై కేసులు నమోదు చేసి మంగళవారం న భద్రాచలం డీశీ. యం. అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు భద్రావలం టౌన్ శీ. బి.రామకృష్ణ తమ సిబ్బందితో కలిసి భద్రాచలంలోని కూనవరం రోడ్ లో వాహనాల తనిఖీ చేయుచుండగా ఒక మోటార్ సైకిల్ పై వెళుతున్న గుగులోత్ శ్రీను, తండ్రి పేరు: భాను దేవా, గాంది నగర్, సారపాక, అను అతనిని ఆపి అతను నడుపుతున్న మోటార్ సైకిల్ యొక్క డాక్యుమెంట్స్ చూపించమని అడగగా అతను సరైన డాక్యుమెంట్స్ చుపించకపోవడంతో అతనిని పట్టుకొని విచారించగా అతను గత కొంత





కాలంగా భద్రాచలం మరియు దుమ్ముగూడెం ప్రాంతాలలో మోటార్ సైకిళ్ళు దొంగతనం చేసిన విషయాన్ని అంగీకరించాడు .అతని వద్ద నుండి నాలుగు మోటార్ సైకిళ్ళను స్వాదిన పరుచుకొని నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. నిందితుడి పై గతంలో కూడా పలు దొంగతనం కేసులు కలవు. మోటార్ సైకిల్ దొంగతనాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మోటార్ సైకిల్ దొంగతనాలను అరికట్టేందుకు పోలీసుల ప్రత్యేక నిఘా, వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు ., ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి తమ వాహనాల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, వాహనాలను ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయవద్దని, పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి అని తెలియచేశారు. విలైనంత వరకు ప్రజలు తమ ఏరియాలలో దిది కెమరాలను ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా భద్రాచలం డీశీ అరుణ్ కుమార్ తెలిపినారు.




## బ్యాటరీలు చోరీ

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 8)**

దుమ్ముగూడెం మండల పరిధిలోని ములకపాడు గ్రామానికి చెందిన కొరస బాలరాజు కు చెందిన టాటా హిటాచి లారీలకు సంబంధించిన రెండు వాహనాలకు ఉన్న నాలుగు బ్యాటరీలు గుర్తు తెలియని దుండగులు దొంగలించారు సోమవారం రాత్రి ములకపాడు గ్రామం వద్ద ఒక ఖాళీ స్థలంలో రోజు లాగే వాహనాలను నిలిపి ఉంచాడు మంగళవారం ఉదయం తన వాహనాలకు వద్దకు వెళ్లి చూడగా బ్యాటరీలు దొంగిలించ బడ్డాయని గుర్తించాడు దీంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో బాధితుడు ఫిర్యాదు చేశాడు

## కేసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ నాయకులు



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

టేకులపల్లి మండల కేంద్రంలో తెలంగాణ మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై పాద్ నగర్ ఎమ్మెల్యే కే శంకరయ్య అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ నిరసనగా మండల కేంద్రంలో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేసిన టేకులపల్లి బి ఆర్ ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు లక్కినేని సురేందర్రావు టేకులపల్లి సర్పంచ్ బోడా బాలు నాయక్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకుని మృతికి నాయకుల నివాళి



**మధిర సెప్టెంబర్ 8 ప్రభాత వార్త**

మధిర మండల పరిధిలోని చిలుకూరు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇమ్మడి శేషయ్య (60) మంగళవారం మృతి చెందాడు. ఈయనకు భార్య పిల్లలు ఉన్నారు. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామానికి చేరుకొని ఆయన భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్.. జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్ర ఉద్దండయ్య నిడమానూరు వంశీకృష్ణ గ్రామ సర్పంచ్ కుక్కమళ్ళ సునీల్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు రావిరాల సత్యనారాయణ, బండారు ఏడుకొండలు, బండారు గంగాధర్, జానపాటి శ్రీనివాసరావు సాకి కొండలు తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మధిరలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పోటాపోటీ ప్రదర్శనలు

## పట్టణంలో హోరెత్తిన రాజకీయ నినాదాలు

**మధిర సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

శాసనసభ సమావేశాల ప్రారంభం రోజు అయిన సోమవారం ప్రాంగణంలో జరిగిన సంఘటనలు నియోజకవర్గంలో రాజకీయ వాడివేడిని రగల్చాయి. శాసనసభ ప్రాంగణంలో శాసనసభ్యులు ప్రత్యేకించి మాజీ మంత్రులుగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి సునీత లక్ష్మారెడ్డి లపట్ల జరిగిన అవమానకర సంఘటనలను, ఎమ్మెల్సీ తాత మధును అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు నేతృత్వంలో పట్టణంలో పెద్ద ఎత్తున మహిళలతో నియోజకవర్గ పరిధిలోని నాయకులు కార్యకర్తలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన కమల్ రాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా ప్రజాప్రతినిధులను నిరంకుశ విధానాలతో అవమానిస్తున్నదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న ఆగ్రహం స్పష్టంగా కనిపించింది. ప్రశ్నిస్తే అరెస్టులు.. నిరసిస్తే దాడులు.. ఇదేనా కాంగ్రెస్ ప్రజాపాల? అంటూ మహిళలు ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రజల తరఫున ప్రశ్నించే హక్కును కాలరాస్తూ అరెస్టులు, దాడులకు పాల్పడటం కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి నిదర్శనం అని కమల్ రాజు తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నించే క్రమంలో





ప్రజాప్రతినిధులుగా శాసనసభ సమావేశాలకు వెళ్తున్న ఎమ్మెల్యేలను అడ్డుకొని ప్రభుత్వం పోలీసుల ద్వారా వ్యవహరించిన తీరు దుర్మార్గమైనదని అన్నారు. తాత మధు అరెస్ట్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని, మహిళా శాసనసభ్యులపై దాడికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం మరింత ఉధృతంగా ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని కమల్ రాజు హెచ్చరించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో: స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల తాత వ్యాఖ్యల విషయంలో ఎమ్మెల్సీ తాత మధు ను తక్షణమే ఎమ్మెల్సీ పదవి నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్సీ తాత మధు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు పారుపల్లి విజయ్ కుమార్ తలుపులు వెంకటేశ్వర్లు సూరంశెట్టి కిషోర్ వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి చైర్ పర్సన్ సామినేని సుజాత తదితరులు మాట్లాడుతూ, ప్రభుత్వంలో బాధ్యత ఐతమైన పదవిలో ఉన్న అణగారిన వర్గానికి చెందిన స్పీకర్ పట్ల సభ్య సమాజం తొలగించుకునే విధంగా బూతు మాటలు మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు. పదేళ్ల కాలంలో దళిత బడుగు బలహీన వర్గాల పట్ల బీఆర్ఎస్ పార్టీ అధినాయకుడు కేసీఆర్ నాటి మంత్రులుగా ఉన్న హరీష్ రావు కేటీఆర్ లు వ్యవహరించిన తీరు లో దొరల అహంకారం నాడు నేడు కొనసాగుతూనే ఉన్నదని స్పష్టమైందని అన్నారు. రెండున్నర ఏళ్ల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రజా ప్రభుత్వం బాధ్యతాయుతంగా పనిచేస్తున్నదని అన్నారు. పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టి పాలించిందని ఇప్పుడు ఉనికిని కాపాడుకునేందుకు తాము చేసిన అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రభుత్వంపై అబద్దాలతో ప్రచారాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. కేవలం కుట్రపూరితమైన పథకంతో శాసనసభ వద్ద కేసీఆర్ నాయకత్వంలో కేటీఆర్ హరీష్ రావు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాద్ధాంతం చేశారని ప్రజలంతా గమనించారని వారు పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బి ఆర్ ఎస్ నాయకులు నినాదాలు చేయడం ఇరు పార్టీల శ్రేణుల్లో కొత్త ఉత్తేజాన్ని అని చెప్పవచ్చు ఇదిలా ఉండగా మూడేళ్ల తర్వాత మధిర నియోజకవర్గ కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావడం ప్రభుత్వ విధానాలపై గొంతెత్తడం వరుసగా జరుగుతుండడంతో స్తబ్దతగా ఉన్న మధిరలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. గులాబీ శ్రేణుల్లో ఐక్యత కనిపించింది.

# రైతు సంఘం జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

## రైతుల ప్రదర్శన పాల్గొన్న పోతినేని సున్న

**తల్లాడ సెప్టెంబర్ 8 ప్రభాతవా ర్త**

నల్గొండలో జరుగు రైతు సంఘం జాతీయ మహాసభలు నవంబర్ 17 నుండి 19 వరకు జరిగే జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ జిల్లా సిపిఎం కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పిలుపునిచ్చారు మంగళవారం తల్లాడ మండలంలో రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన ప్రదర్శనలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ఈరోజు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రైతు వ్యతిరేక విధానాలను కార్పొరేట్ అనుకూలంగా చేస్తున్న జీవోలను ఆయన తీవ్రంగా ఖండించారు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న జీవోల వల్ల ఎరువుల ఆన్లైన్ విధానాల వల్ల రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఎరువులు ఆన్లైన్ విధానాన్ని వెంటనే తొలగించి రైతులకు సక్రమమైన పద్ధతుల్లో ఎరువుల్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం పంటలు ఎండిపోతున్న గాని నీరు అందించకుండా ఈరోజు రేపు అని రైతులను దిక్కుతో పరిస్థితులలో ఉండే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన అన్నారు ముఖ్యంగా ఇప్పుడు పంటలకు నీరు అందిస్తే కానీ పంటలు చేతికొచ్చే పరిస్థితి లేదు కావున పంటలకు వెంటనే నీటిని అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ ప్రదర్శనలో ముఖ్యంగా 36వ జాతీయ మహాసభల సందర్భంగా 36 మంది రైతులు పంచలతో ర్యాలీని నిర్వహించడం జరిగినది ఈ ర్యాలీలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్ బొంతు రాంబాబు సేలం సత్యనారాయణ రెడ్డి శీలం పకీరమ్మ అయినాల రామలింగేశ్వర రావు నల్లమోతు మోహన్ రావు కళ్యాణ కృష్ణయ్య పులి కృష్ణయ్య మన్నేపల్లి రామారావు సత్తెనపల్లి నరేష్ పాల్గొన్నారు




## సరళారెడ్డి అకాల మరణం బాధాకరం

**యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కొలగాని**

**భద్రాచలం క్రైమ్, సెప్టెంబర్ 8(ప్రభాతవార్త):**



భద్రాచలం పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్‌రెడ్డి సతీమణి సరళారెడ్డి అకాల మరణం తీవ్ర విచారకరమని సీఐటీయూ అనుబంధ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కొలగాని రమేష్ అన్నారు. మంగళవారం విద్యుత్ యూనియన్ నాయకులతో కలిసి సరళారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అనిల్‌రెడ్డిని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా కొలగాని రమేష్ మాట్లాడుతూ.. సరళారెడ్డి మృతి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు తీరని లోటని అన్నారు. కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటూ, తాను నేర్చుకున్న వృత్తి నైపుణ్యాలను పదిమందికి నేర్పి వారి కుటుంబాల్లో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తిత్వం సరళారెడ్డిదని కొనియాడారు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న సరళారెడ్డి చిన్న వయసులోనే కుటుంబ సభ్యులకు దూరం కావడం అత్యంత బాధాకరమన్నారు. ఆమె లేని లోటును ఎవరూ పూడ్చలేరని పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో అనిల్‌రెడ్డి కుటుంబానికి విద్యుత్ ఉద్యోగుల సంఘం అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ కార్యదర్శి పదిలం శ్రీనివాస్, గుడ్ల రవి, 327 యూనియన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు జి. సర్వేశ్వరరావు, టీఆర్‌వీకేఎస్ యూనియన్ భద్రాచలం డివిజన్ కార్యదర్శి బీమాపాక పెదరాజు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు బానోత్ యుగంధర్, హనుమాన్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ బాలికల పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

**ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి కొప్పుల డిమాండ్**

**భద్రాచలంఅర్బన్, సెప్టెంబర్ 8(ప్రభాతవార్త):**

భద్రాచలంలోని జడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో విద్యార్థినులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఫోర్త్‌క్లాస్ సిబ్బందిని తక్షణమే నియమించాలని ఎస్ఎఫ్ఐ భద్రాచలం పట్టణ కార్యదర్శి కొప్పుల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలో ఫోర్త్‌క్లాస్ సిబ్బంది లేకపోవడంతో పరిశుభ్రత, పాఠశాల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థినులకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం వెంటనే సిబ్బందిని నియమించాలని కోరారు. అదేవిధంగా విద్యార్థినులు వినియోగించే ఆటస్థలం పూర్తిగా అపరిశుభ్రంగా ఉందని, వెంటనే శుభ్రం చేసి క్రీడలకు అనుకూలంగా తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు. పాఠశాల పరిసరాల్లో కోతుల బెడద కూడా తీవ్రంగా ఉందని, విద్యార్థినుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలలో విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గాయత్రి, శ్రీహరికా, రాజేశ్వరి, నిహారిక, మోనిక, సోనియా, నందిని, లిఖిత, రాజేశ్వరి, గీతిక, భార్గవి తదితరులు పాల్గొన్నారు.



# తాతా మధు ఎమ్మెల్సీ సభ్యత్వం రద్దు చేయాలి

**స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు ఖండనీయం**

**ఎస్సీఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు తీసుకోవాలి**

**భద్రాచలం, సెప్టెంబర్ 8(ప్రభాతవార్త):**



తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై తాతా మధు చేసినట్లు పేర్కొంటున్న అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ భద్రాచలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పరిమి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు తాతా మధు ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్పీకర్ పదవిలో ఉన్న దళిత ప్రజాప్రతినిధిపై అవమానకర వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. దళిత సమాజాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం రాజకీయ అహంకారానికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. తాతా మధు తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు, దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే ఘటనపై పోలీసులు చట్టపరంగా విచారణ జరిపి, తప్పు నిర్ధారణ అయితే ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర పెరిక కార్పొరేషన్ వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్, సర్పంచ్ పూనెం కృష్ణ మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను సహించబోమన్నారు. మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతీరాల రవికుమార్ మాట్లాడుతూ దళిత సమాజ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. నాయకులు రత్నం రమాకాంత్, చాట్ల రవికుమార్ మాట్లాడుతూ తాతా మధు వెంటనే తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దళితుల మనోభావాలు, రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందన్నారు. క్షమాపణ చెప్పకపోతే ప్రజాస్వామ్య పద్ధతిలో మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండి జిందా, ఎస్సీ సెల్ నాయకులు కొప్పుల శ్రీను తదితరులు పాల్గొన్నారు. అలాగే బంధం శ్రీనివాస్ గౌడ్, సామ శ్రీనివాసరావు, శీలం రామ్మోహన్ రెడ్డి, బీవీఆర్ ఆర్ సింగ్, ఆర్. మాధవరావు, బత్తుల సాంబయ్య తదితరులు హాజరయ్యారు .వార్డు సభ్యులు కారం దుర్గారావు, సున్నం ఈశ్వరమ్మ, జగ్గా కుమారి, జిల్లా నాయకురాళ్లు సరిత, పద్మాప్రియ పాల్గొన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు గాడి విజయ్, చింతీరాల అరుణ్ కుమార్, రాజేష్, అనిల్, సురేష్ తదితరులు నిరసనలో పాల్గొన్నారు

## రాజ్యాంగ విలువలను కాపాడాలంటూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 8)**



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై దాడికి పురిగొల్పి రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న కాంగ్రెస్ పాలకుల తీరును ఖండిస్తున్నామంటూ దుమ్ముగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మంగళవారం సాయంత్రం ములకపాడు సెంటర్ లోనున్న అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు నినాదాలు చేస్తూ రాజ్యాంగ విలువలను కాపాడాలి ప్రజాప్రతినిధులపై అక్రమ కేసులను దాడును ఖండించాలి ప్రజల కిచ్చిన హామీలు అమలు చేయాలి అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన.. ప్రజలకు దగా!

**ఆరు గ్యారంటీలు.. 420 హామీలు ఏమయ్యాయి?**

**ఎమ్మెల్యే అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి**

**రామాలయ పనులు ఎప్పుడు పూర్తిచేస్తారు?**

**హామీలు అమలు చేసే వరకు గులాబీ సైన్యం పోరాటం**

**భద్రాచలం, సెప్టెంబర్ 8(ప్రభాతవార్త):**



వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపిస్తూ భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించిన నిరసన కార్యక్రమాలు ముగిశాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్, నాయకులు మానే రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

**ఇందిరమ్మ రాజ్యం కాదు.. రాక్షస పాలన!**

రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం పేరుతో రాక్షస పాలన సాగుతోందని వారు ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడులు చేయడం, అసెంబ్లీ వెలుపల వారిని అడ్డుకోవడం సరికాదన్నారు. రాహుల్‌గాంధీ బ్లాక్ టీషర్ట్ ధరించి పార్లమెంట్‌కు వెళ్లవచ్చని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల టీషర్టు, నల్ల చీరలు ధరించి అసెంబ్లీకి ఎందుకు వెళ్లకూడదని ప్రశ్నించారు.

**తాతా మధు అరెస్టు.. తీవ్ర ఖండన**

బీఆర్ఎస్ నేత తాతా మధు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని నాయకులు తెలిపారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు.

**ఎమ్మెల్యే అభివృద్ధి శ్వేతపత్రం విడుదల చేయాలి**

భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారానని చెప్పారని, ఇప్పటివరకు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలని రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ డిమాండ్ చేశారు. భద్రాచలం నుంచి వాజేడు వరకు రహదారులపై కనీసం తట్ట మట్టి కూడా పోయలేదని విమర్శించారు.

**రామాలయ పనులు ఎప్పుడు పూర్తిచేస్తారు?**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిరోజూ వేలాది ఇసుక లారీలు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో వాటి ద్వారా వస్తున్న ఆదాయం ఎవరి ఖాతాలోకి వెళ్తుందో ప్రభుత్వం స్పష్టం చేయాలని ప్రశ్నించారు. తాళ్లపేరు ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల పూడికతీత పనులను ఎందుకు ప్రారంభించలేదో ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**హామీలు అమలు చేసే వరకు పోరాటం**

భద్రాచలం నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేంత వరకు గులాబీ సైన్యం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. వారం రోజులపాటు నిరసన కార్యక్రమాలను విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యువజన విభాగాల నాయకులు, అభిమానులకు అభినందనలు తెలిపారు బీఆర్ఎస్ నాయకులు ఆకోజు సునీల్‌కుమార్, కోటగిరి ప్రమోద్‌కుమార్, రేపాక పూర్ణచంద్రరావు, వార్డు మెంబర్ కావూరు గోపి, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, కొల్లం జయప్రేమ్‌కుమార్, అయినవోలు పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ దిష్టి బొమ్మ దగ్ధం

**ఖమ్మం సెప్టెంబర్ 8, ప్రభాత వార్త:**

స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధుసూదన్ దిష్టి బొమ్మ ను కాంగ్రెస్ శ్రేణులు దగ్ధం చేశారు. జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య అధ్యక్షతన రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు అడపా హారిక నాయుడు,జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్,పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్ , జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న మరియు శ్రేణులతో కలిసి ప్రజాస్వామ్యానికి ప్రతీక అయిన రాజ్యాంగబద్ధ స్పీకర్ పదవి లో ఉన్న గడ్డం ప్రసాద్ పై శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయాలయం నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి తాతా



మధుసూదన్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్ సి సెల్ అద్యక్షులు బొడ్డు బొందయ్య మాట్లాడుతూ తాతా మధుసూదన్ వ్యాక్యలు దళిత జాతిని బాధించాయని, రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా మాట్లాడటం సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని అటువంటి వ్యాఖ్యలు చేసిన తాతా మధుసూదన్ శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ ఎస్ సెల్ కార్యదర్శి ఆంతోటి సురేష్,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు కిలారు అనిల్ కుమార్ , కొట్టే రాజశేఖర్,చింతమల్ల రవి కుమార్,దామా స్వరూప ,నాయకులు బిక్షపతి రాథోడ్,ఏలూరి రవికుమార్, లింగాల రవికుమార్,కందుల శ్రీను,జంగాల లక్ష్మీ ్మనారాయణ,ఆరెంపుల రామయ్య,కందుకూరి వెంకటనారాయణ, తోళ్ళ రాకేష్,నారపోగు సుదర్శన్, తాళ్ళ వెంకటేశ్వర్లు, పంది రాజు గౌడ్,మెలిక రాజు, బలుసు లక్ష్మీ ్మ, ఇటిక్యాల లత, చట్టు మంగ,కవిరాజు,మీసాల నరసింహారావు తదితర నాయకులు పాల్గొన్నారు.




## మహిళా కానిస్టేబుల్ రుక్మిణి కి ఘన సన్మానం

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**



ఖమ్మం షీటీమ్ లో మహిళా కానిస్టేబుల్ గా పనిచేస్తున్న బోయినపల్లి రుక్మిణి ని ముష్టి కుంట జడ్పీ హెచ్ఎస్ స్కూల్ హెడ్ మాస్టర్ భాగ్యలక్షి ్మ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ముష్టికుంట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదివి 2008లో ఎస్ ఎస్ సీ పూర్తి చేసుకుంది. అనంతరం 2013లో పోలీస్ శాఖలో మహిళా కానిస్టేబుల్ గా ఎంపికై ప్రస్తుతం షీ టీం లో విధులు నిర్వహిస్తున్న రుక్మిణి ని ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాలకు రోల్ మోడల్ గా ఎంపిక చేసి మంగళవారం పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రస్తుత విద్యార్థులతో కలిసి ఆమెకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా రుక్మిణి మాట్లాడుతూ తమ పాఠశాల ఉపాధ్యాయుల సహకారం మరువలేనిదని, తాను పోలీస్ శాఖలో ఎంపిక కావడం తన అదృష్టమని అందుకు తనకు సహకరించిన ఉపాధ్యాయులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# అశ్రిత్ గ్రూప్ వెబ్ డెవలపర్ పోస్టులకు ఎంపికైన యస్.బి.ఐ.టి. విద్యార్థులు

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 8 ప్రభాత వార్త:**

బెంగుళూరు కేంద్రంగా నడపబడుతున్న ప్రముఖ సంస్థ అశ్రిత్ గ్రూప్‌లో తమ కళాశాలకు చెందిన 6గురు విద్యార్థులు వెబ్‌డెవలపర్‌గా ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. మంగళవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో విద్యార్థులనుద్ధేశించి మాట్లాడుతూ లేఆఫ్‌ల కాలంలో కూడా తమ విద్యార్థులకు ఉద్యోగాలు అందించడంలో తమ వంతు కృషి చేస్తున్నామని, దొరికిన ఆవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని సూచించారు.

సంస్థలో ఈకామర్స్ విభాగం అశ్రిత్ ఫ్రెష్, అశ్రిత్ ఇన్‌ఫోటెక్, సన్‌టెక్ సొల్యూషన్స్ వంటి ఐ.టి., ఐ.టి. అనుభంధ సంస్థలు గ్రూప్‌గా



కలిగి నిర్వహిస్తున్న అశ్రిత్ గ్రూప్‌లో తమ విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం తమ కళాశాలకు గర్వకారణమని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ జి . ధాత్రి తెలిపారు. వెబ్‌డెవలపర్ నియామకాలకు గాను మొదట ఆన్‌లైన్ అస్సెస్‌మెంట్, టెక్నికల్ ఇంటర్వ్యూ, గ్రూప్ డిస్కషన్ మరియు హెచ్.ఆర్ ద్వారా 6గురుని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 3.8 నుండి 4.5 లక్షల వార్షిక ఆదాయం అందుతుందని కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు.

2019లో స్థాపించబడి ఐటి, బిజినెస్ సొల్యూషన్స్, ఈకామర్స్ వంటి విభాగాలలో సేవలందిస్తూ విస్తరిస్తున్న అశ్రిత్ గ్రూప్‌లో తమ విద్యార్థులు ఉద్యోగం సంపాదించటంలో తమ కళాశాలలోని నిరంతర కోడింగ్, అప్టిట్యూడ్, ఎంప్లాయబిలిటి స్కిల్స్‌ల శిక్షణ ఎంతగానో తోడ్పడిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రాజ్ కుమార్ తెలిపారు. అశ్రిత్ గ్రూప్ సి.ఈ.ఓ. యన్. ఫారూక్, మేనేజింగ్ డైరెక్టర్ యన్. పల్లవి, సీనియర్ హెచ్.ఆర్. సంకీర్తనతో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. యన్. సవిత, జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి భరత నాట్యం పోటీలలో రెజొనెన్స్ విధ్యార్థుల ప్రతిభ

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 8, ప్రభాత వార్త:**



సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటి అద్వర్యంలో హైదారాబాద్లో జరిగిన 12వ జాతీయ స్థాయి భరత నాట్యం పోటిలలో సీనియర్స్ విభాగంలో రెజోనెన్స్ పాఠశాల వి, డి, వోస్ కాలనీకి చెందిన 10వ తరగతి చదువుతున్నా జి. దృతి మెదటి బహుమతిని, జూనియర్స్ విభగంలో 6వ తరగతి చదువుతున్న జి. లాస్య ద్వితీయ బహుమతిని సాధించారు బహుమతులు సాధించిన విద్యార్ధినీలను పాఠశాలలో జరిగిన అభినందన కార్య క్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ఆర్.వి నాగేంద్రకుమార్ , నీలిమా, కొండా శ్రీధర్ కుమార్ మెమోంటో బహుకరించి అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ టి. గోపాల కృష్ణ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## డీఎల్ఎస్ఏ కార్యదర్శి పి. దేవి మానస

**ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 8:( ప్రభాతవార్త)**

ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఖమ్మం ఆధ్వర్యంలో ప్రభుత్వ దివ్యాంగ బాలుర వసతి గృహంలో దివ్యాంగుల కోసం న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి పి. దేవి మానస పాల్గొని దివ్యాంగులకు అందుబాటులో ఉన్న చట్టపరమైన హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దివ్యాంగులు స్వావలంబన సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు



చేస్తున్న దివ్యాంగజన్ కౌశల్ వికాస్ పథకం ద్వారా నైపుణ్యాభివృద్ధి అవకాశాలను, దివ్యాంగజన్ రోజ్‌గార్ సేతు ద్వారా ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే దివ్యాంగుల హక్కుల చట్టం, 2016 ద్వారా దివ్యాంగులకు కల్పించిన హక్కులు, రక్షణలు, సమాన అవకాశాల గురించి వివరించారు. దివ్యాంగుల విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, సామాజిక భద్రతకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అర్హులైన దివ్యాంగులు తమ హక్కులను తెలుసుకొని సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. న్యాయపరమైన సమస్యలు ఎదురైనప్పుడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని, అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం మరియు న్యాయ సలహా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎ. ప్రమీల, డీఎల్ఎస్ఏ ప్యానెల్ న్యాయవాదులు, సంబంధిత శాఖ సిబ్బంది మరియు దివ్యాంగులు పాల్గొన్నారు.

# తాతా మధు వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం

**రఘునాథపాలెం ప్రభాతవార్త సెప్టెంబర్ 8:**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమని రఘునాథపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దేవ్ సింగ్ మండిపడ్డారు.స్పీకర్పై ఎమ్మెల్సీ చేసిన వ్యాఖ్యలను అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం మండల కేంద్రంలోనీ యాపిల్ చౌరస్తాలో మంగళవారం మండల అధ్యక్షులు,దేవ్ సింగ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తాతా మధు దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ.ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు ఈ కార్యక్రమంలో ఏఎంసి మార్కెట్ చైర్మన్ హనుమంతరావు, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...అత్యున్నత స్పీకర్ పదవిలో ఉన్న వ్యక్తిపై బాధ్యతారహితంగా, అవమానకరంగా మాట్లాడడం బీఆర్ఎస్ పార్టీ అహంకారానికి నిదర్శనమన్నారు. తాతా మధు తక్షణమే స్పీకర్ గడ్డం ప్రసాద్ కు, తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ మధు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా బీఆర్ఎస్ నాయకత్వం కూడా తగిన చర్యలు చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కోటేష్ నాయక్, సర్పంచ్ గాజుల కృష్ణారావు, కిలారు వెంకటరమణ, రామ్మూర్తి , చెరుకూరి పూర్ణ , బోయినపల్లి లక్ష ్మణ్ , రవీందర్ ,రమణగా, కొంటెముక్కుల నాగేశ్వరరావు , రమణ సుధాకర్ , రమేష్ నాయక్ ,అరవి కట్ల సుధీర్ దొంత, అక్కెనపల్లి ఉపేందర్, బోయినసత్యం , బానోతు ఉపేందర్ , లింగాల మహేష్ , దొంతబోయిన శ్రీను,సర్పంచులు నవీన్ నాయక్ చిన్నయ్య నర్సిరెడ్డి,మూడు చిన్న నాయక్ సిద్దయ్య ఉపసర్పంచ్ ఆదూరి రాణి మహిళ నాయకురాలు ఎస్ కే జరీనా, వెంకటలక్షి ్మ, వరలక్షి ్మ, తదితరులు పాల్గొన్నారు.






# జిల్లా పోలీసు శాఖ సోషల్ మీడియా హ్యాండ్లర్ల పనితీరును సమీక్షించిన ఎస్పీ

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** జిల్లాలో సోషల్ మీడియా వేదికల ద్వారా జరుగుతున్న కార్యకలాపాల గురించి వాటిని పర్యవేక్షి స్తున్న సంబంధిత పోలీసు అధికారులతో మంగళవారం నాడు జిల్లా ఎస్పీ కార్యాలయం నందు ఎస్పీ రోహిత్ రాజు సమీక్షి ంచారు. సోషల్ మీడియా ద్వారా ప్రజలను ప్రభావితం చేసే హ్యాండ్లర్లు, వారు ప్రచారం చేస్తున్న పోస్టులు, వీడియోలు, సందేశాలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... సోషల్ మీడియాలో రాజకీయ, మతపరమైన, కమ్యూనల్ అంశాలపై ప్రజలను



రెచ్చగొట్టే విధంగా పోస్టులు, వీడియోలు, సందేశాలు ప్రచారం చేసే వారిపై పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తారని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా లేదా ప్రజల్లో విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్న పోస్టులను గుర్తించి, వాటిని తొలగించే చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. అలాంటి పోస్టులు చేసే వ్యక్తులతో పాటు వాటిని ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేసే హ్యాండ్లర్లపై నిరంతరం నిఘా కొనసాగిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, నిర్ధారణ లేని సమాచారాన్ని ప్రచారం చేయడం, ప్రజలను రెచ్చగొట్టే పోస్టులను షేర్ చేయడం, ఫార్వర్డ్ చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ ఇ.శ్రీనివాస్, ఎస్సై చంద్రశేఖర్ , పోలీసు శాఖ సోషల్ మీడియా హ్యాండ్లర్స్ పాల్గొన్నారు.

# జాతీయ షూటింగ్ పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన గరిదేపల్లి భావన, కొమరోజు శ్రీరామ్ జాతీయస్థాయి షూటింగ్ పోటీలకు ఎంపికయ్యారు. కేరళలోని త్రివేండ్రంలో నిర్వహించిన సౌత్‌జోన్ రైఫిల్ అండ్ పిస్టల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్-2026లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో ప్రతిభ కనబరిచి ఈ ఘనత సాధించారు. కోచ్ ఎం.డి. అబ్దుల్ నబి మార్గదర్శకత్వంలో వారు శిక్షణ పొందుతున్నారు. డిసెంబర్‌లో డెహ్రాడూన్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. క్రీడాకారులను జిల్లా యువజన, క్రీడల అధికారి ఎం. పరంధామరెడ్డితో పాటు అసోసియేషన్ ప్రతినిధులు, కోచ్‌లు, తల్లిదండ్రులు అభినందించారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగమాగం: రాకేష్‌రెడ్డి

**కొత్తగూడెం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో తెలంగాణ అభివృద్ధి కుంటుపడిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్‌రెడ్డి విమర్శించారు. కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల్లో ఎన్ని అమలు చేశారో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగత విమర్శలు చేయడం, ఆయన చావును కోరడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. తెలంగాణ సాధన కోసం కేసీఆర్ చేసిన పోరాటాన్ని ఎవరూ కాదనలేరని పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకుడి ఇంటిపైకి కార్యకర్తలను పంపడం, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పట్ల అనుచితంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. కేసీఆర్‌ను టచ్ చేస్తే కాంగ్రెస్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ అని, లాఠీలకు, బెదిరింపులకు భయపడేది లేదన్నారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల జరిగిన ఘటనలపై ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని, తాత మధుపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శాంత, కొట్టె వెంకటేశ్వర్‌రావు, వేల్పుల దామోదర్, శ్రీరామ్‌మూర్తి, రాజ్‌గౌడ్, రంగరాజు రాజేష్, ముత్యాల రాజేష్, విశ్వనాథం, భీమా శ్రీధర్, సంకుబాపన అనుదీప్‌తో పాటు కార్పొరేటర్లు సింధు శ్రీ, సాగర్, మధుచందు, గుణచరిత్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## ఏఐటీయూసీ నాయకులతో నిర్మాణాత్మక సమావేశం

**కొత్తగూడెం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**



సింగరేణి కార్పొరేట్ ఏరియాలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై ఏఐటీయూసీ నాయకులతో నిర్మాణాత్మక సమావేశం నిర్వహించారు. మంగళవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో జీఎం (పర్సనల్) ఐఆర్ అండ్ పీఎం జి.వి. కిరణ్‌కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాలనీల్లో వీధి దీపాల మెరుగుదల, కోతుల బెడద నివారణ, పారిశుధ్యం, ఫాగింగ్, కార్మికులకు రక్షణ పరికరాలు, రెయిన్‌కోట్లు, ప్రధాన ఆసుపత్రిలో క్యాత్‌ల్యాబ్, సీటీ స్కాన్, ఎంఆర్ఐ సౌకర్యాలు, మహిళా ఉద్యోగులకు శిశు సంరక్షణ కేంద్రం, క్వార్టర్ల కేటాయింపు తదితర 10 అంశాలపై చర్చించారు. అన్వేషణ విభాగంలోని పాత డ్రిల్స్, క్రేన్ల స్థానంలో కొత్త పరికరాలు ఏర్పాటు చేయాలని, ప్రకాశం స్టేడియంలో జిమ్, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యలపై సుదీర్ఘంగా సమీక్షి ంచిన జీఎం కిరణ్‌కుమార్.. సంస్థ పరిధిలో ఉన్న మేరకు వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో జీఎం కే. అజయ్‌కుమార్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి. రమణమూర్తి, అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికలు నిర్వహించాలి

**కొత్తగూడెం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** సింగరేణి బొగ్గు ఉత్పాదన సంస్థలో గుర్తింపు పొందిన కార్మిక సంఘాల రెండేళ్ల కాలపరిమితి పూర్తయినందున వెంటనే కొత్తగా కార్మిక సంఘాల ఎన్నికలు నిర్వహించాలని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి కోరారు. ఈ మేరకు డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్), సింగరేణి సీఎండీ, డైరెక్టర్లకు వినతిపత్రం అందజేశారు. 2023 డిసెంబర్ 27న సీక్రెట్ బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరిగాయని, గుర్తింపు పత్రాలు 2024 సెప్టెంబర్ 9న అందాయని తెలిపారు. ఆ తేదీ నుంచి కూడా రెండేళ్ల కాలపరిమితి సెప్టెంబర్ 8తో పూర్తయిందన్నారు. ప్రజాస్వామ్యబద్ధమైన ప్రాతినిధ్యం కోసం త్వరితగతిన ఎన్నికలు నిర్వహించాలని, అప్పటివరకు అన్ని కార్మిక సంఘాలకు సమాన హోదా కల్పించాలని కోరారు.



# కొత్త రేషన్ కార్డులు పంపకానికి సిద్ధం

## డీలర్లకు అందజేసిన తాసిల్దార్ జగదీశ్వర ప్రసాద్

**చంద్రుగొండ ప్రభాతవార్త**



మండలం లోని కొత్త రేషన్ కార్డులు లబ్ది దారులకు అందజేసే అందుకు సిద్ధంగా ఉన్నాయని తాసిల్దార్ జగదీశ్వర ప్రసాద్ మంగళవారం తెలిపారు. మండలంలోని 14 గ్రామపంచాయతీలలో 16 రేషన్ షాపులకు గాను 10356 కార్డులు ఉండగా వాటి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులను డీలర్ల ద్వారా అందజేసే అందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు కార్యాలయంలోని డీలర్ల కు అందజేసినట్లు ఆయన తెలిపారు. నేడు అనగా బుధవారం మండలంలోని అన్ని రేషన్ షాపుల వద్ద ఆయా డీలర్లు స్మార్ట్ రేషన్ కార్డులను లబ్దిదారులకు అందజేయనున్నట్లు తెలిపారు.స్మార్ట్ కార్డులు అందజేసే విషయంలో ఎవరైనా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిస్తే తాసిల్దార్ కు సమాచారం ఇవ్వవలసిందిగా తెలుపుతూ వారి పేరును గోప్యంగా ఉంచి డబ్బులు వసూలు చేసిన డీలర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాసిల్దార్ జగదీశ్వర ప్రసాద్ అన్నారు కార్యక్రమంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ మరియు వారి సిబ్బంది రేషన్ డీలర్లు పాల్గొన్నారు

# 10 వ తేదీన హైదరాబాదులో ఎల్బీ స్టేడియంలో మహా ధర్నాను విజయవంతం చేయండి

## టీజీ ఈ జె ఏ సిటి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగా రాంబాబు

**ఆళ్లపల్లి 08 సెప్టెంబర్ ప్రభాతవార్త:**



ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎన్ని పర్యాయాలు విన్నపత్రాల రూపంలో మండల తహసీల్దార్ దగ్గర నుండి జిల్లా కలెక్టరేట్ వరకు ధర్నాలు వినతి పత్రాలు ఇచ్చిన ప్రభుత్వం స్పందించడంలో విఫలమైందని ఇది ఉద్యమం చేపడితేనే తప్ప మరో మార్గం లేదని టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగా రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10వ తేదీన హైదరాబాదులో ఎల్బీనగర్ లో జరిగే టీజీఈజేఏసి ఆధ్వర్యంలో మధ్యాహ్నం మూడు గంటలకు మహా ధర్నాను విజయవంతం చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ మహా ధర్నాలో ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని తక్షణమే ప్రభుత్వం పిఆర్సి అమలు పెండింగ్ డిఏలు విడుదల సిపిఎస్ రద్దు పింఛన్ సమస్యలపై మహా ధర్నాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు టిపిటిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు రాష్ట్ర కౌన్సిలర్లు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మండల కమిటీ సభ్యులు మరియు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ఉద్యమ విజయానికి తమ వంతు సహకారం అందించాలని వారు కోరారు. ప్రజాస్వామ్య బద్దంగా నిర్వహించే మహా ధర్నా ద్వారా ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల పెన్షన్ల పై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని అన్నారు.

## ముచ్చర్ల లో పిచ్చి మొక్కల నివారణకు చర్యలు



**కామేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**

మండలం ముచ్చర్ల గ్రామంలో పిచ్చి మొక్కల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ మంగళవారం తెలిపారు. అందులో భాగంగా కబరస్తాన్, ముత్యాలమ్మ తల్లి ఆలయం, ఎస్సీ కాలనీ లో పిచ్చి మొక్కల నివారణకు అవసరమైన మందును స్ప్రే చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు జాప్యంపై విచార ణఎంబి రికార్డులు పరిశీలన

**కారేపల్లి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**



సర్పంచులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లుల సమస్య త్వరలో పరిష్కరిస్తామని ఖమ్మం డివిజన్ డీఎల్పీఓ రాంబాబు అన్నారు సింగరేణి మండలం పోలంపల్లి గ్రామపంచాయతీ లో పెండింగ్ బిల్లులు చెల్లింపు లో జరుగుతున్న జాప్యం పై గ్రామ సర్పంచ్ హేమలత మంగళవారం జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం డిపిఓ వినోద్ ఖమ్మం డివిజన్ డి ఎల్ పి ఓ కల్లూరు డివిజన్ డి ఎల్ పి ఓ విజయలక్ష్మి లు ఎంపీడీవో కార్యాలయంలో విచారణ నిర్వహించారు . పెండింగ్ బిల్లులకు సంబంధించి ఎంపీ రికార్డులను పరిశీలించడంతోపాటు సంబంధిత ఆపరేటర్లను ఎందుకు జాప్యం జరుగుతుందో అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా డీఎల్పీఓ మాట్లాడుతూ పంచాయితీల యాక్షన్ ప్లాన్ కు అనుగుణంగా చేసిన పనులను పరిశీలించి చెల్లింపులు చేయడం జరుగుతుందన్నారు. అయితే గ్రావెల్ తోలకాలకు సంబంధించి క్వాలిటీ కంట్రోల్ లేకపోవడంతో వాటికి సంబంధించి పూర్తి పరిశీలనైన తర్వాతనే పెల్లింపులు జరుగుతాయి అన్నారు. పంచాయతీలలో సమన్వయ లోపంతో.. సమస్యలు వస్తున్నాయని వాటిని సామరస్యంగా పరిష్కరించాలని సూచించారు. త్వరలోనే పెండింగ్ బిల్లుల సమస్యను పరిష్కరిస్తామని వెల్లడించారు.

## భద్రమ్మ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**కామేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**



లాల్యా తండాకు చెందిన బానోత్ భద్రమ్మ (40) మృతి చెందింది. దీంతో భద్రమ్మ కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అజ్మీర రాకేష్, మద్దులపల్లి ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు, కాట్రాల రాంబాబు, సామ మోహన్ రెడ్డి, బావ్ సింగ్, అజ్మీర హరీష్, కడారి సైదులు, భూక్య అమర్ సింగ్, భూక్య శ్రీను, బానోత్ రమేష్, భూక్య దేవుజ పరామ ర్శించారు. భద్రమ్మ మృతి పట్ల సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి రూ.5000 సాయం అందచేశారు.

## సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు. మంత్రి తుమ్మల ఆదేశాలతో మోటార్లు ఆన్ చేసిన అధికారులు. .పంటలు ఎండిపోకుండా చర్యలు. .రైతుల్లో హర్షం.



**ఏన్కూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:**

సాగర్ ఆయకట్టు పరిధిలో సాగు చేస్తున్న రైతుల పంటలు ఎండిపోకుండా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. రా ష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి మేరకు అధికారులు గోదావరి జలాలను విడుదల చేశారు. సాగర్ ఆయకట్టుకు సాగునీరు అందించాలంటూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. రైతుల పరిస్థితిని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించి న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖాధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేయడంతో బి.జి. కొత్తూరు వ ద్ద మోటార్లను ఆన్ చేసి గోదావరి నీటిని విడుదల చేశారు. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా ఏన్కూరుకు చేరిన నీరు. బి.జి. కొత్తూరు నుంచి విడుదలైన గోదావరి జలాలు రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా మంగళవారం సాయంత్రం ఏన్కూ రుకు చేరుకున్నాయి. ఇక్కడి నుంచి నీటిని వైరా రిజర్వాయర్‌కు.. అనంతరం సాగర్ కాలువ ద్వారా లంకాసాగర్ ప్రా జెక్టుకు తరలించనున్నారు. అనంతరం అక్కడ నుంచి వేంసూరు మండలంలోని ఆయకట్టు ప్రాంతాలకు సాగునీరు అందనుంది. తుమ్మల చొరవతో రైతులకు ఊరట.. సాగర్ ఆయుకట్టు పరిధిలో పంటలు సాగు చేస్తున్న రైతులకు.. సాగునీటి కోసం ఎదురు చూస్తున్న తరుణంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించి గోదావరి జలాలను అందించేందుకు చర్యలు తీసుకోవడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ పంటలు ఎండిపోకుండా గోదావరి నీటిని అందించేందుకు చొరవ చూపిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆయుకట్టుదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డికి మంత్రి తుమ్మల ధన్యవాదాలు. సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలను విడుదల చేయాలని తాను చేసిన విజ్ఞప్తిపై వెంటనే స్పందించి అధికారుల ను ఆదేశించిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా కృతజ్ఞత లు తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే నీటిని విడుదల చేయడం పట్ల ఆయనకు ధ న్యవాదాలు తెలిపారు.




## ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**టేకులపల్లి, ప్రభాతవార్త:**



అమ్మ అనాధ శరణాలయంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలను జిల్లా నాయకుడు కోరం ఉమా సురేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు . వృద్ధులకు వికలాంగులకు అన్నం వడ్డించి వాడితో అత్యాయంగా మాట్లాడి మూడు క్వింటాళ్ల బియ్యం తో పాటు దుస్తులు పండ్లను అనాధ శరణాలయం కి అందజేశారు ప్రజాసేవలో పాటు ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలని స్పూర్తిగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రశంసలు అనుకున్నారు ఈ కార్యక్రమంలో టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రింగ్ సెంటర్లో లారీల బీభత్సం

**పెనుబల్లి, సెప్టెంబర్ 08, ప్రభాతవా ర్త**



పెనుబల్లి మండలం విఎం బంజర్ రింగ్ సెంటర్లో లారీలు బీభత్సం సృష్టించాయి. సోమవారం అర్ధరాత్రి రెండు లారీలు ఢీ కొట్టుకోవడంతో నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ కి తీవ్ర అంతరాయం కలిగింది. సత్తుపల్లి వైపు నుండి ఖమ్మం వైపుకు వెళుతున్న లారిని భద్రాచలం నుండి విజయవాడ వైపు వెళుతున్న లారి ఢీ కొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది. భద్రాచలం నుండి పేపర్ లోడుతో వెళుతున్న లారీ కి బ్రేక్ లు ఫెయిల్ అవడంతో లారిని డికోట్టి రోడ్డు కి అడ్డంగా మరో లారీ పై వాలి పోయింది. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. వి ఎం బంజర్ ఎస్ఐ షాకీర్ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి జెసిపిల సహాయంతో లారీలను తొలగించి ట్రాఫిక్ నియంత్రణను చేపట్టారు. ఈ ఘటనపై ఎస్సై షేక్ షాకీర్ విచారణ చేపట్టారు.

## ఎమ్మెల్సీ మధు దిష్టిబొమ్మ దగ్ధం

**కామేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**

కామేపల్లి లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించి తాతా మధు దిష్టిబొమ్మను రాజీవ్ గాంధీ సెంటర్ లో దగ్ధం చేశారు. దళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజకీయ అహంకారానికి నిదర్శనం అని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు ఈ సందర్భంగా అన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత అవమానకర పదజాలంతో మాట్లాడటం తీవ్రంగా ఖండించదగిన విష యమన్నారు. దళిత సమాజానికి చెందిన వ్యక్తి రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవుల్లో ఒకటైన శాసనసభ స్పీకర్ పదవిలో కొనసాగుతున్న సమయంలో ఆయనను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం ఒక ప్రజాప్రతినిధిని అవమానించడం మాత్రమే కాదని, యావత్ దళిత సమాజం ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని పేర్కొన్నారు. దళితులను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేయడం బీఆర్ఎస్ రాజకీయ సంస్కృతిగా మారిందా? అని ప్రశ్నించారు. తాతా మధు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, దళిత సమాజానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులపై అవమానకర వ్యాఖ్యలు చేసే వారిపై పోలీసులు చట్టపరంగా కఠిన చర్యలు



తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, డీసీసీ సెక్రటరీ ఫతే మహమ్మద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, కొమ్మినే పల్లి సర్పంచ్ బి. అనురాధ, రామకృష్ణాపురం సర్పంచ్ అజ్మీర ద్వాలి, సర్పంచులు రెడ్డి, భాషా, ఉప సర్పంచులు రాము, మేకల మల్లికార్జున్, మార్కెట్ డైరెక్టర్ జి. గబ్రు నాయక్, మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, తిరుపతయ్య, ఎడ్లపల్లి శేషగిరిరావు, సుధానపు కోటయ్య, గ్రామ శాఖల అధ్యక్షులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలపేట మాజీ ఉప సర్పంచ్ మృతి

**తల్లాడ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

బాలపేట గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ పూర్ణకంటి వెంకటేశ్వర్లు గుండెపోటుతో మృతి చెందారు హాస్పిటల్ లో చికిత్స



పొందుతూ గుండెపోటు రావడంతో మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు గ్రామంలో ఎంతో సౌమ్యుడుగా పేరు ఉన్న పూర్ణ కంటి మరణాన్ని గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నాను పూర్ణ కంటికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు

# పోరాడుతాం.... హక్కులు సాధిస్తాం..

**ప్రభాతవార్త ప్రతినిధితో టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు, టీజీఈ జేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు**

**ఉద్యమించడం మాకు కొత్త ఏమి కాదు...**

**ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం**

**లక్ష మంది ఉద్యోగులతో రేపు మహాధర్నా**

**సమస్యలు పరిష్కరించకపోతే సత్తా చాటుతం**

**ప్రతి ఉద్యోగి కదలి రావాలి**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

ఉద్యోగుల హక్కుల కోసం తన జీవితాన్నే అంకితం చేసిన పోరాట యోధుడు ఏలూరి శ్రీనివాసరావు. సమస్య ఏదైనా.. సవాలు ఎంతటిదైనా.. వెనుకడుగు వేయని ధైర్యశాలి. నిర్మోహమాటమే ఆయన నైజం.. నిబద్ధతే ఆయన బలం.. అనుకున్నది సాధించాలనే పట్టుదలే ఆయనకు ఆయుధం. అధికారంలో ఉన్నవారు ఎంతటి వారైనా ఉద్యోగుల సమస్యల విషయంలో ప్రశ్నించడంలో ఆయనకు భయం తెలియదు.తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులను ఏకం చేస్తూ చురుకైన పాత్ర పోషించిన ఆయన.. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఉద్యోగుల సమస్యలపై తన గళాన్ని నిరంతరం వినిపిస్తూనే ఉన్నారు. ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా, ఎన్ని విమర్శలు వచ్చినా తాను నమ్మిన సిద్ధాంతం, ఉద్యోగుల ప్రయోజనాల విషయంలో రాజీ పడని వ్యక్తిత్వం ఆయన సొంతం.ఉద్యోగి కష్టాన్ని తన కష్టంగా భావించి.. వారి సమస్యను తన సమస్యగా స్వీకరించి పరిష్కారం కోసం పోరాడే నాయకుడిగా ఆయనకు ఉద్యోగ వర్గాల్లో ప్రత్యేక స్థానం ఉంది. మాటల్లోనే కాదు.. కార్యాచరణలోనూ ముందుండటం ఆయన ప్రత్యేకత. ఉద్యోగుల ఆశలకు అండగా.. హక్కుల సాధనకు పోరాట బాటగా.. అన్యాయాన్ని ప్రశ్నించే గొంతుకగా నిలిచే ఏలూరి శ్రీనివాసరావు పేరు ఉద్యోగ ఉద్యమ చరిత్రలో చిర స్థాయిగా నిలవాలని ఆయన అభిమానులు, సహచరులు ఆకాంక్షి స్తున్నారు...రాష్ట్ర ప్రభు త్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10వ తేదీన తెలం గాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలో లక్ష మం ది ఉద్యోగులతో మహాధర్నాను నిర్వహించబోతున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఖమ్మంలో జరిగిన ఉద్యోగుల సన్నాక సమా వేశంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావును కలిసిన ప్రభాతవార్త ప్రతినిధితో ఆయన పలు విషయాలు వెల్లడించారు. వారి మాటల్లోనే..



**ప్రభాతవార్త: ఈ నెల 10న హైదరాబాద్‌లో లక్ష మంది ఉద్యోగులతో మహాధర్నా ఎందుకు నిర్వహిస్తున్నారు?....**

**ఏలూరి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు చాలాకాలంగా ఎదుర్కొం టున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటికి తక్షణ పరిష్కారం సాధించడమే మహాధర్నా ప్రధాన ఉద్దేశం. ఉద్యోగులకు రావాల్సిన అనేక ఆర్థిక, సేవా ప్రయోజనాలు పెండింగ్‌లో ఉన్నాయి. పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పూర్తిస్థాయిలో పరిష్కారం లభించలేదు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులను సమీకరించి హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడుతున్నాం. సుమారు లక్ష మంది ఉద్యోగులు తరలివచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నాం.

**ప్రభాతవార్త:ఉద్యోగులు ప్రధానంగా ఏ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నారు?....**

**ఏలూరి:** ప్రధానంగా ఆరు పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఉద్యోగులకు డీఏ అనేది వ్యారి హక్కు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగుల జీతభత్యాల్లో డీఏ కీలకమైన అంశం. డీఏలను ఎక్కువకాలం పెండింగ్‌లో ఉంచడం వల్ల ఉద్యో గులపై ఆర్థిక బ ారం ప వడుతోంది. ప్రభుత్వం ఇక ఆలస్యం చేయ కుండా పెం డింగ్ డీఏలను విడుదల చే యాలి.



**ప్రభాతవార్త: ఉద్యోగుల పెండింగ్ బిల్లుల పరిస్థితి ఎలా ఉంది?....**

**ఏలూరి:** ఉద్యోగులకు సంబంధించిన సుమారు రూ.10 వేల కోట్ల మేర పెండింగ్ బిల్లులు ఉన్నాయని మా అంచనా. వైద్య ఖర్చులు, సరెండర్ లీవులు, ఇతర ఉద్యోగ ప్రయోజనాలకు సంబంధించిన బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాము పనిచేసిన దానికి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాల కోసం ఉద్యోగులు నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండకూడదు. ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి.

**ప్రభాతవార్త:ఉద్యోగుల ఆరోగ్య సేవలపై మీ డిమాండ్ ఏమిటి?....**

**ఏలూరి:**ఉద్యోగులకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. ఆరోగ్యానికి సంబంధిం చిన సమస్యలు ఎదురైనప్పుడు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడకుండా సమర్థవం తమైన వైద్య సేవల వ్యవస్థ ఉండాలి. ఆరోగ్య సేవల విషయంలో ఆలస్యం ఉద్యోగులు, వారి కుటుం బాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అందుకే ఈ అంశాన్ని కూ డామహాధర్నాలో ప్రధానంగా ప్రస్తావించనున్నాం.

**ప్రభాతవార్త:ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై స్పందించడం లేదని భావిస్తున్నారా?**

**ఏలూరి:**ఉద్యోగ సంఘాలు అనేక సందర్భాల్లో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాయి. చర్చ ల ద్వారా పరిష్కారం లభిస్తుందని మేము ఎప్పుడూ కోరుకుంటున్నాం. అయితే హామీలు, చర్చలకే పరి మి తం కాకుండా నిర్ణయాలు కార్యరూపం దాల్చాలి. ఉద్యో గులకు సంబంధించిన పెండింగ్ సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకుప్రభుత్వంస్పష్టమైన కాలపట్టిక ప్రకటించాలి.

**ప్రభాతవార్త:మహాధర్నాకు ఉద్యోగుల స్పందన ఎలా ఉంది?**

**ఏలూరి:**రాష్ట్రంలోని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగుల్లో మంచి స్పందన ఉంది. తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలిరాను న్నారు. ఈ కార్యక్రమాన్ని శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహిస్తాం. ప్రభుత్వానికి మా సమస్యల తీవ్రతను తెలియజేయడమే లక్ష్యం.

**ప్రభాతవార్త:ఉద్యోగుల తరఫున ప్రభుత్వానికి మీ ప్రధాన విజ్ఞప్తి ఏమిటి?**

**ఏలూరి :** ఉద్యోగులు ప్రభుత్వ యంత్రాంగంలో కీలక భాగం. ప్రజలకు ప్రభుత్వ పథకాలు, సేవలు అందించడంలో ఉద్యోగుల పాత్ర ఎంతో ముఖ్యమైనది. అలాంటి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పరిష్కరించాలి.ఆరు పెండింగ్ డీఏలను విడుదల చేయాలి. ఉద్యోగుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి. ఆరోగ్య సేవలను మెరుగుపరచాలి. ఉద్యోగులకు సంబంధించిన ఇతర సమస్యలపై కూడా చర్చించి పరి ష్కార మార్గం చూపాలి. సెప్టెంబరు 10న నిర్వహించే మహాధర్నా ద్వారా ఇదే విష యాన్ని ప్రభుత్వానికి స్పష్టంగా తెలియజేస్తాం. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపుతుందని ఆశిస్తున్నాం.

# అన్న త్యాగానికి.. తమ్ముడి ప్రతిఫలం..!

**కటిక పేదరికం నుంచి డీఎస్పీ స్థాయికి నూనావత్ చంద్రబాను**

**అన్న చదువు త్యాగం.. తమ్ముడి పట్టుదల..**

**కుటుంబానికి గర్వకారణమైన విజయం**

**పేదరికాన్ని ఉన్నత చదువులతో ఫుల్ స్టాప్**



ఇల్లందు, ప్రభాతవార్త

పేదరికం ఓడించింది... పరిస్థితులు వెంటాడాయి... కన్నీళ్లు ఎన్నో ఎదురయ్యాయి కానీ అన్న చేసిన త్యా గం ముందు అవన్నీ చిన్నబోయాయి. కుటుంబాన్ని నిలబెట్టేందుకు అన్న తన చదువును మధ్యలోనే ఆపితే ఆ త్యాగాన్ని వృథా చేయకుండా తమ్ముడు చదువును ఆయుధంగా మార్చుకున్నాడు. కష్టాలను మెట్లుగా చ సుకుని పోలీసు శాఖలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా అడుగు పె ట్టి, సీఐగా ఎదిగి, చివరకు డీఎస్పీ స్థాయికి చేరుకు న్న నూనావత్ చంద్రబాను విజయగాథ నేటి సమాజా నికి, ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

### అన్న త్యాగమే తొలి అడుగు

తండ్రి అకాల మరణంతో ఆ కుటుంబంపై ఒక్కసారిగా పేదరికం పంజా విసిరింది. కుటుంబాన్ని పోషించడంతో పాటు తమ్ముళ్ల భవిష్యత్తును నిలబెట్టాల్సిన బాధ్యత పెద్దన్న నూనావత్ పెద్ద పాండురంగపై పడింది. చదవ కునే వయసులోనే కుటుంబ బాధ్యతలను భుజాన వేసుకున్న ఆయన తన ఇంటర్మీడియట్ చదువును మధ్యలోనే నిలిపివేశారు. కూలి పనులు చేశారు. ట్రాక్టర్ నడిపారు. వ్యవసాయ పనులు చేశారు. వచ్చిన కొద్దిపాటి ఆదాయంతో కుటుంబాన్ని పోషిస్తూ తమ్ముళ్ల చదువుకు అండగా నిలిచారు.నేను చదవకపో యినా నా తమ్ముళ్లు చదవాలి అన్న పెద్ద పాండురంగ సంకల్పం ఆ కుటుంబ భవిష్యత్తుకు బలమైన పునాది వేసింది.త్యాగాన్ని వృథా చేయకూడదన్న సంకల్పం అన్న పడుతున్న కష్టాలను కళ్లారా చూసిన చంద్రబాను చదువుపై మరింత దృష్టి సారించారు. తన కోసం అన్న చేసిన త్యాగాన్ని ఎప్పటికీ మరువకూడదని భావించారు. ఆకలి ఉన్నా చదువు ఆపలేదు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా లక్ష్యాన్ని వదల్లేదు. పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నా పట్టుదలతో ముందుకు సాగారు.అన్న చెమట చుక్కలకు తమ్ముడి కష్టమే సమాధానంగా మారింది. కుటుంబం కోసం అన్న చేసిన త్యాగాన్ని తన విజయంగా మార్చుకోవాలన్న సంకల్పమే చంద్రబాను ప్రయాణానికి బలమైంది.

### 1991లో పోలీసు శాఖలోకి అడుగు

చదువులో పట్టుదల చూపిన చంద్రబాను 1991లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పోలీసు శాఖలో ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఆయనకు ఉద్యోగం ఒక గమ్యం మాత్రమే కాదు కుటుం బం తనపై పెట్టుకున్న ఆశలకు సమాధానం చెప్పే బాధ్య త కూడా విధుల్లో నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజల పట్ల బాధ్యతాయుత వైఖరితో ముందుకు సాగారు. సేవా అనుభవంతో 2010 సీఐగా ఎదిగారు. అనంతరం పదో న్నతి పొంది 2021లో డీఎస్పీగా బాధ్యతలు చేపట్టారు.

### తండా నుంచి డీఎస్పీ వరకు



ఒకప్పుడు కనీస అవసరాల కోసం పోరాడిన కుటుంబం నేడు సమాజం గర్వించే స్థాయికి చేరింది.తండాలో పుట్టిన ఓ నిరుపేద కుటుంబ బిడ్డ పోలీసు శాఖలో డీఎస్పీ స్థాయికి ఎదగడం వెనుక కేవలం చంద్రబాను ప్రతిభ మాత్రమే లేదు. అందులో ఓ అన్న త్యాగం ఉంది. కుటుంబ సభ్యుల సహకారం ఉంది. అన్నింటికంటే ముఖ్యంగా ఆ త్యాగాన్ని వృథా చేయకూడదన్న తమ్ముడి పట్టుదల ఉంది.ఈ విజయం వ్యక్తిగత విజయంగా మాత్రమే కాకుండా.. బంజారా సమాజంలో చదువు, పట్టుదల, కష్టపడి పనిచేయాలనే ఆలోచనకు నిదర్శనంగా నిలిచింది.అన్నదమ్ముల అనుబంధానికి అరుదైన నిదర్శనం సాధారణంగా అన్నదమ్ముల అనుబంధం అంటే ప్రేమ, ఆప్యాయత మాత్రమే కాదు. అవసరమైన సమయంలో ఒకరి కోసం మరొకరు నిలబడటమే నిజమైన అనుబంధం.పెద్ద పాండురంగ తన జీవితాన్ని తమ్ముళ్ల భవిష్యత్తు కోసం త్యాగం చేశారు. చంద్రబాను మాత్రం ఆ త్యాగానికి విలువనిస్తూ తన విజయాన్ని అన్నకు అంకితం చేసే స్థాయిలో ఎదిగారు.ఒకరు తన చదువును త్యాగం చేశారు మరొకరు ఆ త్యాగానికి విజయంతో ప్రతిఫలం ఇచ్చారు.ఇలాంటి అన్నదమ్ముల బంధం ప్రతి కుటుంబానికీ ఆదర్శంగా నిలుస్తోంది.

### యువతకు ఒక బలమైన సందేశం

నేటి యువత చిన్న ఇబ్బందులకే నిరాశ చెందుతున్న తరుణంలో చంద్రబాను జీవితం ఒక గొప్ప సందేశాన్ని అందిస్తోంది.పేదరికం చదువుకు అడ్డంకి కాదని.. పరిస్థితులు లక్ష్యానికి అడ్డు కావని కుటుంబ సభ్యులు చేసిన త్యాగాన్ని గౌరవించి కష్టపడితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆయన ప్రయాణం నిరూపిస్తోంది. ప్రత్యేకంగా తండాల్లోని యువత మన వల్ల కాదు అనే ఆలోచనను విడిచిపెట్టి మనమూ సాధించగలం అనే నమ్మకంతో ముందుకు సాగాలని ఈ విజయగాథ చాటిచెబుతోంది. త్యాగానికి విలువ తెలిసినప్పుడే విజయం సార్థకం చంద్రబాను సాధించిన డీఎస్పీ స్థానం ఒక ఉద్యోగ పదవి మాత్రమే కాదు. కుటుంబం ఎదుర్కొన్న కష్టాలకు సమాధానం. అన్న చేసిన త్యాగానికి గౌరవం. తమ్ముడి పట్టుదలకు ఫలితం.కటిక పేదరికం నుంచి మొదలైన ప్రయాణం.. పోలీసు శాఖలో ఉన్నతాధికారి స్థాయికి చేరింది.ఒక అన్న తన భవిష్యత్తును తమ్ముళ్ల భవిష్యత్తు కోసం త్యాగం చేశాడు. ఆ త్యాగాన్ని తమ్ముడు తన విజయంతో సార్థకం చేశాడు. అందుకే నూనావత్ పెద్ద పాండురంగ–నూనావత్ చంద్రబాను అన్నదమ్ముల కథ కేవలం ఒక కుటుంబ విజయగాథ కాదు.. త్యాగం, అనుబంధం, పట్టుదల కలిస్తే పేదరికాన్ని కూడా జయించవచ్చనే సామాజిక చైతన్య సందేశం.

# మూడు రోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్**



కొత్తగూడెం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:

పాల్వంచ మండలంలోని బోజ్యా తండా పరిధిలో చేపడుతున్న భూముల రీసర్వే పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బోజ్యా తండా పరిధిలోని సర్వే నంబర్ 77లో కొనసాగుతున్న భూ రీసర్వే పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రీసర్వేలో భాగంగా సర్వే అధికారులు రోవర్ పరికరాల సహాయంతో భూములను కొలుస్తున్న విధానాన్ని, క్షేత్రస్థాయిలో భూముల హద్దులను గుర్తిస్తున్న ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహిస్తున్న సర్వే ద్వారా భూముల వాస్తవ విస్తీర్ణం, హద్దులు, స్థానాన్ని ఖచ్చితంగా గుర్తించి, సంబంధిత భూ రికార్డులతో అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. బోజ్యా తండా పరిధిలో మొత్తం 458 ఎకరాల్లో భూముల రీసర్వే చేపట్టాల్సి ఉండగా, ప్రస్తుతం సర్వే నంబర్ 77లో 88 ఎకరాల్లో రీసర్వే పనులు కొనసాగు తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటివరకు చేపట్టిన సర్వే పురోగతి, మిగిలిన భూముల్లో చేపట్టాల్సిన పనులు, సర్వేకు అవసరమైన సిబ్బంది, పరికరాల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూముల రీసర్వేలో భాగంగా ప్రతి భూ యజమానికి సంబంధించిన భూమి హద్దులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అందుబాటులో ఉన్న భూ రికార్డులతో సరిపోల్చాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సిబ్బంది సమన్వయంతో పనిచేసి, ప్రతిరోజూ నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. గ్రామంలో భూ రీసర్వే పనులను మూడు రోజుల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సర్వే సమయంలో ఎదురయ్యే సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ధార ప్రసాద్, సర్వేయర్లు వెంకన్న, కళ్యాణ్, లైసెన్స్డ్ సర్వేయర్లు మధు, వంశీ, కవిత, జీపీఓ రాధా, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెంలో విమానాశ్రయం నిర్మాణంపై పరిశీలన

**దుమ్ముగూడెం లో పర్యటించిన ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏ ఏ ఐ) సాంకేతిక బృందం**

**ఆర్లగూడెం కమలాపురం ప్రాంతాలను పరిశీలించిన సాంకేతిక బృందం సభ్యులు**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 8

దుమ్ముగూడెం మండలంలో గ్రీన్ ఫీల్డ్ ఏరియా విమానాశ్రయం నిర్మాణం కోసం ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) మల్టీ డిస్ ప్లీనరీ సాంకేతిక బృందం మంగళవారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించింది మండల పరిధిలోని కమలాపురం ఆర్లగూడెం పరిసర ప్రాంతాలను జిల్లా ఉన్నతాధికారులు దుమ్ముగూడెం మండల ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు కేంద్రం నుంచి వచ్చిన శ్రీనివాసరావు సాంకేతిక బృందం విమానాశ్రయం నిర్మాణం కోసం స్థలం సేకరణ నిమిత్తం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆరు సైట్లను గుర్తించి అక్కడ విమానాశ్రయం నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ఈ బృందం జిల్లాలో గత రెండు రోజులుగా పర్యటిస్తుంది అందులో భాగంగా దుమ్ముగూడెం మండలము లోని అర్లగూడెం పెద్ద కమలాపురం గ్రామాలలోఉన్న భూములను ఎయిర్పోర్ట్ అథారిటీ సాంకేతిక బృందం సభ్యులు పరిశీలించారు ఆర్లగూడెం పెద్ద కమలాపురం పరిసర ప్రాంతాల్లో భూమి పూర్తిగా ప్లేన్ ఏరియా ఎలాంటి గుట్టలు హై టెన్షన్ వైర్లు కలిగి లేవని గుర్తించారుఫ్లడ్ ఎఫెక్ట్ ఏరియా కాదని కూడా అధికారులు ఆ బృందం దృష్టికి తీసుకువెళ్లారు నాలుగు రాష్ట్రాలు చతిస్గడ్ ఆంధ్ర ఒడిస్సా తెలంగాణ రాష్ట్రాలు చుట్టూ సుమారు 15 కిలోమీటర్ల దూరం లో ఆనుకొని ఉన్నట్లుగా బృందం గుర్తించింది భూమికి సంబంధించి మట్టి కూడా మంచిగా ఉన్నట్లు భూగర్భ శాఖ అధికారులు బృందం దృష్టికి తీసుకువెళ్లారు సుమారు 1200 ఎకరాలుభూమి ఈ ప్రాంతంలో కలిగి ఉంది మిగతా ప్రాంతాలను కూడా పరిశీలించిన తరువాత సాంకేతిక బృందం ఒక నివేదికను ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అందించనుంది దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన ఈ బృందం ఇక్కడ సాంకేతిక అంశాల ను పరిశీలించి నివేదికను తయారు చేయనుంది కొత్తగూడెం ఆర్డీవో మధు ఈ కార్యక్రమానికి నోడల్ అధికారిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు భూగర్భశాఖ అధికారులు విద్యుత్ శాఖ అధికారులు ఇరిగేషన్ శాఖ పోలీస్ శాఖ అటవీశాఖ జియోలాజికల్ అధికారులు దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ రెవెన్యూ సిబ్బంది పలువురు అధికారులు పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవాల్లో నిబంధనలు తప్పనిసరి.. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలి**

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

ప్రజలందరూ గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో, శాంతియుత ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. ఉత్సవాల సందర్భంగా ప్రజల భద్రత, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. గణేష్ మండపాల నిర్వాహకులు మండపం ఏర్పాటు చేయడానికి ముందుగానే పోలీసులకు సమాచారం అందించడంతో పాటు పోలీసు శాఖ రూపొందించిన ఆన్‌లైన్ పోర్టల్‌లో మండపానికి సంబంధించిన వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా భద్రత, బందోబస్తు ఏర్పాట్లకు ఈ వివరాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో మండప వివరాలను నమోదు చేసి, అనంతరం దరఖాస్తు వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని సూచించారు. మండపాలను ప్రధాన రహదారులు, ప్రజా రవాణా మార్గాలు, అత్యవసర వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించే విధంగా ఏర్పాటు చేయరాదన్నారు. విద్యుత్ శాఖ అనుమతులతోనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని, 24 గంటలు వాలంటీర్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. గణేష్ మండపాలకు జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా డీజేలకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. పోలీసుల అనుమతితో నిబంధనలకు లోబడి పరిమిత శబ్దంతో స్పీకర్లు మాత్రమే వినియోగించాలని, రాత్రి 10 గంటల తర్వాత లౌడ్‌స్పీకర్లు వినియోగించరాదని తెలిపారు. చిన్నారులు, వృద్ధులు తదితరులకు ఇబ్బంది కలిగించే విధంగా పరిమితికి మించి శబ్దాలు వినియోగించరాదన్నారు. నిమజ్జనం సందర్భంగా పోలీసుల సూచనలు, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. నిర్ణీత సమయాల్లోనే నిమజ్జన శోభాయాత్ర నిర్వహిస్తూ ప్రజలు, ఇతర వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. శోభాయాత్రలో టపాసులు పేల్చడం, డీజేలు ఏర్పాటు చేయడం నిషేధమని తెలిపారు. శోభాయాత్రలో పాల్గొనే వారు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే విధంగా వాహనాలను రహదారులపై నిలిపివేయరాదని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో పోలీసుల సూచనలను పాటిస్తూ సహకరించాలని కోరారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా రౌడీషీటర్లు, సస్పెక్ట్‌లు, సమస్యాత్మక వ్యక్తులపై పోలీసుల నిరంతర నిఘా ఉంటుందని ఎస్పీ తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తూ పోలీసు శాఖకు ప్రజలు, మండపాల నిర్వాహకులు సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# శాంతియుతంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించాలి

## ఎస్పీ వి. రవీంద్రారెడ్డి





మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 08:

వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మణుగూరు సబ్ డివిజన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్థానిక డీఎస్పీ కార్యాలయంలో మంగళవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో మణుగూరు డీ ఎస్పీ వి. రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు.అందరూ పోలీస్ శాఖ జారీ చేసిన మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని అన్నారు.

మండపాల భద్రత, బందోబస్తు కోసం నిర్వాహకులు ఉచితంగా ఆన్ లైన ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. దరఖాస్తు ప్రతిని స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమర్పించాల న్నారు. ప్రజా రవాణా, అత్యవసర వాహనాలకు ఇబ్బంది లేకుండా మండపాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ శాఖ అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలన్నారు. ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, ఇసుక, నీటి డ్రమ్ములను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. మండపాల బాధ్యత నిర్వాహకులదే అని, ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు, పాయింట్ బుక్స్ ఏర్పాటు చేయాలి. 24 గంటలూ నలుగురు వాలంటీర్లు అందుబాటులో ఉండాలి. నిర్వాహకుల ఫోన్ నంబర్లను ప్రదర్శించాలన్నారు. డీజేల వినియోగం, బాణాసంచా కాల్చడం, మద్యం సేవించడం, జూదం, అసభ్యకర నృత్యాలు, ఇతరులను కించపరిచే ఫ్లెక్సీలు, నినాదాలపై పూర్తి నిషేధం విధించారని అన్నారు.

రాత్రి 10 గంటల వరకే సౌండ్ సిస్టమ్‌కు అనుమతి ఉందని, ఆసుపత్రులు, విద్యాసంస్థల వద్ద చిన్న స్పీకర్లలో భక్తిగీతాలు మాత్రమే ప్లే చేయాలన్నారు. నిర్ణీత సమయానికే విగ్రహాల ప్రతిష్టాపన, నిమజ్జనం పూర్తి చేయాలన్నారు శోభాయాత్రలో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, పరిసరాలు శుభ్రంగా ఉంచాలి. వాహనాలు మంచి కండిషన్‌లో ఉండాలి, డ్రైవర్‌కు లైసెన్స్ తప్పనిసరి అన్నారు.

మహిళల రక్షణ: మహిళలు, పిల్లలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే వెంటనే డయల్ 112 లేదా 100 కి సమాచారం అందించాలన్నారు. సోషల్ మీడియా వదంతులను నమ్మవద్దని ఆయన కోరారు ఈ సమావేశంలో పొలిటికల్, ప్రజా ప్రతినిధులు, సీఐలు పాల్గొన్నారు.




## మహిళా ఎమ్మెల్యేల అరెస్ట్‌కు ఖండన

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 08:

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చి నెరవేర్చని 420 హామీలపై ప్రశ్నించేందుకు వెళ్లిన ప్రతిపక్ష మహిళా శాసనసభ్యులను అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ మంగళవారం పినపాక నియోజకవర్గ పరిధిలోని మణుగూరులో బిఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న వారిని అరెస్టు చేయడం హక్కులను కాలరాయడమేనని బూర్గంపాడు మాజీ జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత మండిపడ్డారు. ఈ సందర్భంగా స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపుమేరకు ఈ నెల 1 నుంచి 8 వరకు చేపట్టిన నిరసనల్లో భాగంగా, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను తక్షణమే నెరవేర్చాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామనిమణుగూరు మాజీ సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు పాకాల రమాదేవి, సర్పంచులు మడి స్వరూప, కొమరం జంకేశ్వరి, యదలపల్లి శారద, నాయకులు కుంట లక్ష్మణ్, పోశం నరసింహారావు, ముత్యం బాబు, యాదగిరి గౌడ్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత వ్యతిరేక పార్టీ బిఆర్ఎస్

### శాసనసభ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలి.



పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 08:

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పేరం. రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలు, మహిళా శాసనసభ్యులు, పోలీసులు ముందు చేసిన అర్ధనగ్న ప్రదర్శనను ఖండిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేరం వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లో జరిగిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పేరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బిఆర్ ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు నిబంధనలకు విరుద్ధంగా నల్ల చొక్కాలపై స్లోగన్లు, రాతలతో సభలోకి అనుమతి నిషిద్ధమని అడ్డుకున్న పోలీసులపై దురుసుగా, అహంకారపూరితంగా వీధి రౌడీల్లా చేసిన దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ తాత మధు స్పీకర్ పై చేసిన దురహంకార వ్యాఖ్యలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీ అని, దళితులపై బిఆర్ఎస్ పార్టీకి ఉన్న అక్కసు శాసనసభ సాక్షిగా జరిగిన ఘటనతో బహిర్గతమైందన్నారు. ఈ ఘటనపై కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. స్పీకర్ కు జరిగిన అవమానం ప్రజాస్వామ్యానికి జరిగిన అవమానం, యావత్ దళిత సామాజిక వర్గానికి జరిగిన అవమానంగా భావిస్తున్నామన్నారు. బిఆర్ఎస్ కు దళిత సామాజిక వర్గం శాశ్వతంగా అధికారాన్ని దూరం చేయడం ఖాయమన్నారు. తాత మధును తక్షణమే సస్పెండ్ చేసి బిఆర్ఎస్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని, సస్పెండ్ చేయకపోతే రాష్ట్రంలో బిఆర్ఎస్ కు పతనం తప్పదని హెచ్చరించారు. తాత మధును సస్పెండ్ చేసే వరకు నిరసన చర్యలు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గోడిశాల రామనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరెడ్డి, బోడ రమేష్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు చిట్టిమల్ల ప్రసాద్, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తాతా మధును వెంటనే బర్తరఫ్ చేయాలి



మణుగూరు, ప్రభాత వార్త సెప్టెంబర్ 08:

రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ మణుగూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోటా దేవి ప్రసన్న పిలుపు మేరకు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలతో మణుగూరు మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ సెంటర్‌కు చేరుకున్నారు. అక్కడ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని అన్నారు. తాతా మధు తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని, ఆయనను ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు కురం రవి, వివిధ విభాగాల నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ పార్టీ సభ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దళితులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### జాడ లేని అంబేద్కర్ అభయహస్తం



అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 08:

దళితుల సంక్షేమం కోసం హామీ ఇచ్చిన అంబేద్కర్ అభయహస్తం ను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల సీనియర్ నాయకులు మంచు రామ్మూర్తి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడేళ్ల గడుస్తున్నా దళితులకు ఇచ్చిన హామీలపై స్పష్టత లేకపోవడం దారుణమన్నారు. మంగళవారం గద్దల రామకృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చల్ల రాజేష్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో దళితుల అభ్యున్నతి కోసం అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందని విమర్శించారు. దళితులకు అండగా నిలుస్తామని చెప్పి, ఇప్పుడు వారి సమస్యలను పట్టించుకోకపోవడం దళిత సమాజాన్ని మోసం చేయడమేనన్నారు. అంబేద్కర్ అభయహస్తం పథకంపై ప్రభుత్వం ఇప్పటికైనా స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. హామీలను కేవలం ఎన్నికల ప్రచారానికే పరిమితం చేయకుండా వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని ఉన్నారు. దళితుల సంక్షేమంపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి కొనసాగిస్తే బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని మంచు రామ్మూర్తి హెచ్చరించారు. దళితులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని, దళితుల హక్కుల కోసం రాజీలేని పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు సహించం

అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 08:

శాసనసభ స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మొండికుంటలో నిరసన కార్యక్రమం చేపట్టారు. పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు మాట్లాడుతూ, రాజ్యాంగ బద్ధమైన స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయ డం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్‌పై అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యగా అభివర్ణించారు. తాతా మధు తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. తాతా మధును వెంటనే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, సర్పంచ్ లు మచ్చా నరసింహారావు, సబ్కా పిచ్చయ్య, బారాసు సంపత్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సామకూరి వెంకన్న, కొండాబత్తుల ఉపేందర్, తూము వీరభద్రం, చెంచల రామ, బచ్చు వెంకటరమణ, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్స్ గొల్లపల్లి నరేష్, వేముల విజయ్, సురకంటి గంగారెడ్డి, రణబోతుల రామిరెడ్డి, గొర్ల నాగేశ్వరరావు, వద్దం నరసింహారావు, భట్టి వెంకన్న అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 100 రోజుల హామీలు 1000 రోజులైనా అమలు చేయరా

**ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా.?**

**కాంగ్రెస్‌పై మాజీ ఎమ్మెల్యే మెచ్చా ధ్వజం**

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే 6 గ్యారెంటీలు, 420 హామీలను అమలుచేస్తామని చెప్పి.. వెయ్యి రోజులు గడుస్తున్నా ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని బీఆరఎస్ నాయకులు దుయ్యబట్టారు. ఈ మేరకు మంగళవారం బీఆరఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పార్టీ శ్రేణులతో భారీ ఎత్తున తరలివచ్చి స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడి, ఎమ్మెల్సీ తాతా మధు అక్రమ అరెస్టును నిరసిస్తూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి, ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. ఈ క్రమంలో మెచ్చా మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలను తప్పుదోవ పట్టించి, సోనియా గాంధీ పుట్టినరోజున దేవుళ్ల మీద ఒట్టు పెట్టి 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు, 420 హామీలు నెరవేరుస్తామని చెప్పారు. అధికారం చేపట్టి నేటికి 1000 రోజులు కావస్తున్నా ఏ ఒక్క హామీనీ సంపూర్ణంగా అమలు చేయలేదు.




రైతులు, కౌలు రైతులు, మహిళలు, యువత, వృద్ధులు.. ఇలా అన్ని వర్గాల ప్రజలను నిలువునా మోసం చేశారు. రాజ్యాంగ బద్ధంగా ప్రజలకు దక్కాల్సిన హక్కులను, సంక్షేమాన్ని తుంగలో తొక్కి ప్రజాపాలన పేరుతో రాక్షస పాలన సాగిస్తున్నారు. అందుకే రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని స్వయంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశాం అని ఆయన స్పష్టం చేశారు. ప్రజల తరఫున నిలదీస్తున్న ప్రతిపక్షాల గొంతును కాంగ్రెస్ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా నొక్కుతోందని మెచ్చా నాగేశ్వరరావు మండిపడ్డారు. ప్రజా సమస్యలపై, ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీస్తే అరెస్టులు చేయడమేనా ప్రజాపాలన అని అన్నారు. ఖమ్మం బీఆరఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అక్రమ కేసులకు, అరెస్టులకు బీఆరఎస్ శ్రేణులు భయపడే ప్రసక్తే లేదు. ప్రజలకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు అని హెచ్చరించారు. కొందరు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకుల్లా, తొత్తుల్లా వ్యవహరిస్తున్నారని మెచ్చా నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేపు రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది కేసీఆర్ నాయకత్వంలోని బీఆరఎస్ ప్రభుత్వమే అన్న విషయాన్ని అధికారులు గుర్తుంచుకోవాలి. ఇప్పుడు చట్టాన్ని ఉల్లంఘించి పనిచేసే అధికారులు భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదు అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల అధ్యక్షులు,తాజా మాజీ ప్రజాప్రతినిధులు, రైతు నాయకులు, యువజన, విద్యార్థి విభాగాల ప్రతినిధులు, మహిళా నాయకురాలు, బిఆరఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## సంపూర్ణను అభినందించిన బిఆర్ఎస్ నాయకులు

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**



గత 6 సంవత్సరాలుగా భారత రాష్ట్ర సమితి అశ్వారావుపేట పట్టణ అధ్యక్షుడిగా పార్టీ అధిష్ఠానం ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటిస్తూ కార్యకర్తలకు అండగా నిలుస్తూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్న కీలక నేతగా ఎదిగిన సత్యవరపు సంపూర్ణను బిఆరఎస్ నాయకులు అభినందించారు. పార్టీ కోసం ఆయన పడిన కష్టాన్ని, చేసిన సేవలను, పార్టీ పట్ల ఉన్న నిబద్ధతను గుర్తించి మంగళవారం మండల కేంద్రంలో కాసాని పద్మ నివాసం వద్ద పార్టీ నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్యవైశ్య కులంలో జన్మించిన సంపూర్ణ పార్టీకి వెన్నెముకగా నిలుస్తూ, అందరినీ కలుపుకుపోయే మనస్తత్వంతో, పెద్దలంటే గౌరవం, చిన్నలంటే ఆప్యాయత చూపుతూ, ఏ కార్యక్రమం అయినా తన భుజాలపై వేసుకుని విజయవంతం చేసే నాయకుడని, భవిష్యత్తులో పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి అశ్వారావుపేట అభివృద్ధికి తోడ్పడాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాసాని పద్మచంద్రమోహన్, కౌన్సిలర్ ఉదయ జ్యోతి ప్రసాదు, జుజ్జురపు శ్రీరామ్ మూర్తి, గుడవర్తి వెంకటేశ్వర్లు, వగ్గెల పూజా, మోటూరి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్‌లను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య

**దమ్మపేట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**




ఆశా వర్కర్ల న్యాయమైన సమస్య లు నెరవేర్చాలని హైదరాబాద్ ధర్నాకు వెళ్తున్న ఆశా వర్కర్లను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. మంగళవారం ఆశ వర్కర్ల అక్రమ అరెస్టులను నిరసిస్తూ స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక సందర్భంగా ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ 18,000/ ఇస్తామని హామీ ఇచ్చింది, ఇచ్చిన హామీ నెరవేర్చాలని అడగటం రేవంత్ రెడ్డి పాలనలో నేరమైందని అన్నారు. ఆశ వర్కర్ల ఆరు నెల పిఆర్సి ఏరియర్స్ పెండింగ్ లో ఉన్న లెప్రసీ సర్వే పల్స్ పోలియో ఎలక్షన్ డ్యూటీ తదితర బిల్లులు వెంటనే విడుదల చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సిటియు మండల కన్వీనర్ మురహరి రఘు, సునీత, రజిని, సంధ్య, నాగమణి, వరదరాని, సుజాత, రాధ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, హైదరాబాదులో నిర్వహించే ధర్నాకు వెళుతున్న ఆశా వర్కర్లను అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పెట్టల అర్జున్ విమర్శించారు. మంగళవారం ఆశా వర్కర్ల అక్రమ అరెస్టు నిరసిస్తూ స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆశా వర్కర్లకు నెలకు రూ : 18000 కనీస వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయమని అడగడం రేవంత్ రెడ్డి పాలనలో నేరమైందని ప్రశ్నించారు. ఏఎంసీ, పి ఎం సి టార్గెట్లను వెంటనే రద్దు చేయాలని రూ: 50 లక్షల బీమా, పదవి విరమణ ప్రయోజనాల సౌకర్యం కల్పించాలన్నారు. సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు,ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు సునీత, రజిని, సంధ్యా, నాగమణి, వరద రాణి, సుజాత ,రాధా, బాబురావు తదితరులు పాల్గొన్నారు.




## తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆశాల ధర్నా

**అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో సాధించింది అక్రమ అరెస్టులు చేయడమేనా అని సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. ఆశా వర్కర్ల న్యాయమైన సమస్య లు నెరవేర్చాలని హైదరాబాద్ ధర్నాకు వెళ్తున్న ఆశా వర్కర్లను అక్రమ అరెస్టులను నిరసిస్తూ స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక సందర్భంగా ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ 18వేలు ఇస్తామని హామీ ఇచ్చింది, ఇచ్చిన హామీ నెరవేర్చాలని అడగటం రేవంత్ రెడ్డి పాలనలో నేరమైందని అన్నారు. ఆశ వర్కర్ల ఆరు నెల పిఆర్సి ఏరియర్స్ పెండింగ్ లో ఉన్న లెప్రసీ సర్వే పల్స్ పోలియో ఎలక్షన్ డ్యూటీ తదితర బిల్లులు వెంటనే విడుదల చేయాలని, ఏఎంసీ పిఎంసి టార్గెట్స్ ను రద్దు చేయాలని, 50 లక్షల ఇన్సూరెన్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, రఘు, భారతి, నాగమణి, సుభాని, రత్న, చిలకమ్మా, మంగ, తిరుపతమ్మ, రాధ, బుల్లెమ్మ, శాంతి తదితరులు పాల్గొన్నారు.




# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ నిరసన

**తాతా మధు దిష్టిబొమ్మ దహనానికి యత్నం**

**అనుమతి లేదంటూ అడ్డుకున్న పోలీసులు**

**పోలీసులకు, కాంగ్రెస్ శ్రేణుల మధ్య తోపులాట**

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొంటూ అశ్వారావుపేట పట్టణంలో ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మ దహనానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రయత్నించడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ శాసనసభ స్పీకర్ పదవి రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవుల్లో ఒకటని, ఆ పదవిలో ఉన్న వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు తగదని అన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు చేసినట్లు ఆరోపిస్తున్న వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా



ఉన్నాయని కాంగ్రెస్ శ్రేణులు విమర్శించాయి. ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నిరసనలో భాగంగా కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మను తీసుకువచ్చి దహనం చేసేందుకు ప్రయత్నించారు. అయితే అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేస్తూ ఆందోళనకారులను అడ్డుకున్నారు. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దిష్టిబొమ్మను దహనం చేసేందుకు కార్యకర్తలు ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని నిలువరించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తమ నిరసనను కొనసాగించి ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మరోసారి తమ డిమాండ్‌ను స్పష్టం చేశారు. శాసనసభ స్పీకర్‌పై చేసినట్లు ఆరోపిస్తున్న అనుచిత వ్యాఖ్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. ఎమ్మెల్సీ తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్తులో రాజ్యాంగబద్ధ పదవులను కించపరిచే వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల అధ్యక్షుడు చెన్నంశెట్టి సత్యనారాయణ, అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రం, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియకు సహకరించండి

**కారేపల్లి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**





ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు కాని వ్యక్తులకు సంబంధించి సర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు ఇచ్చిన ప్రతి కరు తమ సర్టిఫికెట్ పంచాయతీ కార్యాలయంలో అందజేయాలని గాదెపాడు గ్రామ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ అన్నారు . సింగరేణి మండలం గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామపంచాయతీ ఆఫీస్ నందు మంగళవారం సర్ ప్రక్రియకు సంబంధించి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా 260 మంది ఓటర్ల ఓటర్ లిస్టులో పేర్లు తప్పుగా ఉన్నందున జిపిఒవారికి నోటీస్ ఇవ్వడం జరిగిందని అన్నారు అయితే. గ్రామ సభ యందు 130 మంది ఓటర్లు వారి యొక్క కులం సర్టిఫికెట్ సమర్పించి ఆన్లైన్లో ఫోటో ఫోటో దిగారు. మిగతా వారు బుధవారం జరిగే పంచాయతీ ఆఫీసులో సర్ ప్రోగ్రాం లో పాల్గొని సర్టిఫికెట్ ఇవ్వవలసిందిగా ఓటర్లని కోరారు ఈ విషయమై గ్రామంలో మైక్ ద్వారా ప్రచారం చేసినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పి ఆర్ ఏ ఈ రాజశేఖర్ జిపిఒ శ్రీనివాస్ కోమట్ల గూడెం సెక్రెటరీ ఉప సర్పంచ్ నన్నేబోయిన ఉపేందర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సత్యం గెలిచింది - కుట్ర ఓడింది

**ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కి బెయిల్ మంజూరు**

**పిండిప్రోలు ఆనందోత్సవాల్లో బిఆర్ఎస్ శ్రేణులు**

తిరుమలాయపాలెం ప్రభాత వార్త సెప్టెంబర్ 8



ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ, మాజీ జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ కి బెయిల్ మంజూరు కావడం పట్ల బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ పిండిప్రోలులో బాణాసంచ కాలుస్తూ ఆనందోత్సవాల మధ్య సందడి చేశారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు చామకూరి రాజ్ కుమార్ మాట్లాడుతూ . కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా బనాయించిన అక్రమ కేసులో అరెస్ట్ అయిన మన ప్రియతమ నాయకులు తాతా మధుసూదన్ కి చివరకు న్యాయస్థానంలో న్యాయం జరిగిందని తిరుమలాయపాలెం మండలం బీఆర్ఎస్ మండల నాయకులు పిండిప్రోలు ఉప సర్పంచ్ చామకూరి రాజ్ కుమార్ అన్నారు. నాంపల్లి కోర్టు తాతా మధుసూదన్ కి బెయిల్ మంజూరు చేయడం న్యాయంపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని మరింత పెంచిందని ఆయన పేర్కొన్నారు.ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నించినందుకు, ప్రజల తరఫున నిరంతరం పోరాడుతున్న నాయకులను రాజకీయ కక్షతో లక్ష్యంగా చేసుకుని తప్పుడు కేసులు బనాయించి అక్రమంగా అరెస్ట్ చేయించడం కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ వైఖరికి నిదర్శనమని చామకూరి రాజు మండిపడ్డారు.పిండిప్రోలు గ్రామ ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పరికపల్లి చంద్రశేఖర్ పసలాది ముత్తయ్య టిఆర్ఎస్ యూత్ లీడర్ చామకూరి శరత్ నాతి సత్యనారాయణ చామకూరి వెంకన్న తాత రవీందర్ యనగందుల సత్యనారాయణ తాత మనోజ్ గోకినపల్లి ఉపేందర్ చామకూరి రాంబాబు ఐల పొంగు వెంకన్న రేపాకులో ఉపేందర్ రేపాగుల రవి గజ్జల వీరేందర్ చామకుర్తి కృష్ణయ్య పరికపల్లి వెంకటేశ్వర్లు పులిగుజ్జు శ్రీను చామకూరి కిరణ్ గోపోజ నాగరాజు పూజల నరసింహారావు పవ్వుల బంటి ధనియాకుల కార్తిక్ తదితరులు పాల్గొన్నారు

# తల్లాడలో మధు దిష్టిబొమ్మ దహనం

**తల్లాడ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**





శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను దూషించిన ఎమ్మెల్సీ తాత మధు నవీన్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని తల్లాడ లో కాంగ్రెస్ శ్రేణులు నల్ల వ్యాఖ్యలు ధరించి నిరసన తెలుపుతూ దిష్టిబొమ్మ దగ్ధం చేయడంతో పాటు పోలీస్ స్టేషన్లో చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు మంగళవారం నాయకులు పెట్రోల్ బంక్ నుండి ర్యాలీగా తరలివచ్చి తాతా మధు పై చర్యలు తీసుకోవాలని దళితుడ నే ఉద్దేశంతో విమర్శలు చేశారని అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేసుకుంటూ రింగ్ రోడ్డు వద్ద దిష్టిబొమ్మను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోడుగునూరు లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో దగ్ధం చేశారు అక్కడినుండి పోలీస్ స్టేషన్ కు వెళ్లి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు లో పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ స్పీకర్ దళితుడనే ఉద్దేశంతో విమర్శ చేయడం ప్రజాస్వామ్య దేశంలో మంచి పద్ధతి కాదని అన్నారు ఈ కార్యక్రమంలో గోవిందు శ్రీనివాసరావు దిరిశాల నరసింహారావు గుండేటి వీరారెడ్డి జక్కంపూడి కిషోర్ వేమిరెడ్డి కృష్ణారెడ్డి తుమ్మలపల్లి రమేష్ ఎరి నరసింహారావు రాయల రాము మారెళ్ల మల్లికార్జున్ తాళ్ల జోసెఫ్ గణేష్ ఎ రవి కంచసాని వెంకటేశ్వర్లు సర్పంచులు గుర్రం శ్రీనివాసరావు కటికి కిరణ్ కుమార్ మర్సకట్ల బాబురావు పైడిపల్లి రవి తాళ్ల వెంకటేశ్వర్లు భూక్య కాళోజీ తోట రామారావు దీవెన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## దేవాదాయ పరిధిలోకి అంజనాపురం భక్తాంజనేయ స్వామి దేవస్థానం..

**దేవాదయ ధర్మాదయ ఖమ్మం డివిజన్ పరిశీలకులు ఆర్. సమత.**

. తల్లడ సెప్టెంబర్ 8: ప్రభాత వార్త



మండలంలోని అంజనాపురం (రేజర్ల) గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి దేవస్థానంను ప్రభుత్వ దేవాదయ ధర్మాదయ శాఖలోకి స్వాధీనం చేసుకున్నట్లు దేవాదయ ధర్మాదాయ శాఖ ఖమ్మం డివిజన్ పరిశీలకులు ఆర్. సమత తెలిపారు. బుధవారం అంజనాపురంలో దేవాలయ పాలకవర్గం సభ్యుల సమక్షంలో ప్రకటించారు. గ్రామస్తులు దేవాలయాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని ప్రజావాణి ద్వారా వినతులు అందటంతో కలెక్టర్ ఆదేశానుసారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఇకనుండి దేవాలయంతో పాటు చుట్టుపక్కల భూములు ప్రభుత్వ దేవాలయ పరిధిలోకి వస్తాయని పేర్కొన్నారు. దీనికి గ్రామస్తులందరూ ఆమోద యోగ్యం తెలపడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొమ్మినేని ప్రభాకర్, కేతినేని చలపతి, నల్లగొర్ల కృష్ణయ్య, గురజాల వెంకటయ్య, పామల కృష్ణారావు, చందా వెంకటేశ్వర్లు, అనుమోలు కోటేశ్వరరావు, కిన్నెర వెంకటేశ్వర్లు, గురజాల సుబ్బారావు, కొండా లక్ష్మణరావు, తదితరులు ఉన్నారు.




## వాకింగ్ ట్రాక్ రీ క్రియేషన్ స్థలం పరిశీలన



**వైరా టౌన్ సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త)**

వైరా పట్టణంలో ప్రజల ఆరోగ్యం దారుఢ్య, మానసిక ఉల్లాసాన్ని దృష్టిలో ఉంచుకొని వైరా పట్టణంలో ప్రత్యేకంగా వాకింగ్ ట్రాక్ రిక్రియేషన్ స్థలాన్ని ఏర్పాటు చేయాలని గత సోమవారం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవోకు వినతి పత్రం అందించారు. వారి అభ్యర్థనను పరిగణలోకి తీసుకున్న జిల్లా అధికారులు ఎన్నో సంవత్సరాలుగా పట్టణ ప్రజల కలలు కంటున్న వాకింగ్ ట్రాక్ స్థలసేకరణకు ఎమ్మెల్యే చొరవతో రెవెన్యూ అధికారులు సోమవారం స్థల సేకరణను మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ అతి తొందరలో ప్రజల అవసరం దృష్టిలో ఉంచుకొని పట్టణాలు ఒక సమగ్ర వాకింగ్ రిక్రియేషనల్ స్థలాన్ని పరిశీలించారు. ఇప్పటికైనా వాకింగ్ రి క్రియేషనల్ స్థలం ఏర్పాటుకు స్థలం పరిశీలించడం పట్ల చొరవ తీసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీకృష్ణ, ఉండ్రు శ్యాంబాబు, వేముల రత్నాకర్, మున్సిపల్ ఏఈ , పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తాతా మధు అరెస్ట్ అమానుషం

**కామేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**

ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడుతున్న ఎమ్మెల్సీ తాతా మధు ను మంగళవారం హైదరాబాద్ లో అరెస్ట్ చేసి న్యాయ కస్టడీకి తరలించే చర్యను కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు ఆదూరి ప్రసాద్ మంగళవారం తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్య హక్కులను అణచివేయ డం, ప్రజల గొంతుకగా నిలిచే నాయకులను అక్రమ కేసులతో అరెస్ట్ చేయడం సరికాదు అన్నారు.తాతా మధు పై తీసుకున్న చర్యలను వెంటనే పునఃపరిశీలించి, భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంపై దాడులు మానుకోవాలని,అక్రమ అరెస్టులు ఆపాలని కోరారు.

## 10 న చలో హైదరాబాద్

**వైరా టౌన్ సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త)**



రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు, పెన్షనర్లు ఉద్యోగులు ఎదుర్కొంటున్న న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ఈ నెల 10న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య టి వేణు రిటైర్డ్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఇక్కడజరిగిన సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మాటల గారడి చేస్తూ ఉద్యోగ పెన్షనర్లను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని. గత ప్రభుత్వం లాగానే ప్రస్తుత ప్రభుత్వం కూడా ఉద్యోగుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. చలో హైదరాబాద్ కార్యక్రమంలో ప్రతి ఉద్యోగి పాల్గొనాలని , రిటైర్డ్ ఉద్యోగులంతా హైదరాబాద్ రావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ పూర్ణచంద్రరావు, చల్లా కృష్ణారావు, సత్యనారాయణ, రమణ యాదవ్, జయశంకర్, సామినేని వెంకటేశ్వరావు, పైడిపల్లి సత్యనారాయణ, షేక్ వలిజాన్, పెంటయ్య, జగన్నాథరావు, సుబ్బయ్య, సిహెచ్ యస్ వి ప్రసాద్, సంపూర్ణ, జీవి కృష్ణారావు, సూతకాని ప్రసాద్, కొదమూరు రవి, రాయల నాగేశ్వరరావు, సాయి బాబు, పిచ్చిరెడ్డి, షణ్ముఖాచారి, పాలకుర్తి జాన్, బుడంగం దాసు, బుడిగి వెంకటేశ్వర్లు, డి.శివరాజు, నరసింహ, ప్రకాష్, వెంకటేశ్వర్లు, గోరంట్ల కోటయ్య, ఖాజామియా, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాలనీలో త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

**సోలార్ ప్లాంట్ వద్ద**

**షార్ట్ సర్క్యూట్**

**సింగరేణి జిఎంను కలిసిన**

**ఏరియా ఉపాధ్యక్షుడు**

**సత్తుపల్లి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని సింగరేణి పివిఎన్ సెంట్నరీ ఉద్యోగుల కాలనీలో సోలార్ ప్లాంట్ విద్యుత్ సర్క్యూట్ ప్రమాదం వల్ల పెద్ద ఎత్తున మంటలు చెలరేగి పరికరాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. సోలార్ ప్లాంట్ సిస్టం గతంలో విద్యుత్ సర్క్యూట్ కు జరగగా మరల సోమవారం రెండోసారి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగటంతో పెద్ద ఎత్తున సోలార్ పవర్ సిస్టం వద్ద ఫ్యానల్స్ నుండి వచ్చే డిసి డైరెక్ట్ కరెంటు వైరింగ్ కంట్రోల్ బాక్స్ తీవ్రమైన షార్ట్ సర్క్యూట్ సంభవించి ఒక్కసారిగా భారీ మంటలు సెలరేగి పెను ప్రాణ నష్టం తృటిలో తప్పింది. ఈ ప్రమాద తీవ్రతకు కంట్రోల్ యూనిట్ వైరింగ్ పరికరాలు పూర్తిగా దగ్ధమై గోడలు నల్లబడి బూడిదగా మిగిలింది. ప్రమాదం జరిగిన సమయం లో అక్కడఎవరూలేకపోవడంతో పెను ప్రాణం నష్టం తృటిలో తప్పినట్లు అయింది. గతంలో కూడా సరిగ్గా ఇదే తరహా లోపంతో ప్రమాదం జరిగిందని సంబంధిత వర్గాలు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే సోమవారం మళ్లీ ఈ



ఘటన పునరావృతం అయిందని కాలనీలోని సింగరేణి ఉద్యోగులు కుటుంబీకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాణ్యతలేని వైరింగ్ లూజ్ కలెక్షన్ లో టెక్నికల్ లోపాలే ఇందుకు కారణమని ప్రాథమికంగావారుఆరోపిస్తున్నారు.

**జిఎం కలిసిన ఏరియా ఉపాధ్యక్షుడు....**

సింగరేణి పివి ఎన్ కాలనీలో సోలార్ సిస్టం విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి కాలిపోయిన విషయం గురించి ఏరియా



సింగరేణి జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారిని ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావుమంగళవారం కార్యాలయంలో కలుసుకొని జరిగిన విషయాన్ని వివరించారు. కార్మికుల ఉద్యోగుల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని పదేపదే ఇలాంటి ప్రమాదాలు జరగటం సంబంధిత కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని జీఎం దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా ఉద్యోగులు కార్మికుల నిరంతరం రాకపోకలు సాగించే ఈ ప్రాంతాల్లో ఈ కంట్రోల్ యూనిట్లను ఏర్పాటు చేయటం వల్ల భవిష్యత్తులో తీవ్ర ప్రాణాప్రాయం పొంచి ఉన్నదని ప్రస్తుతం ఉన్న కంట్రోల్ యూనిట్లను తక్షణమే అక్కడి నుంచి తొలగించి ప్రత్యేకంగా ఉన్న కంట్రోల్ ప్యానెల్ యూనిట్ రూమ్ కి షిఫ్ట్ చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోటేశ్వరావు జీఎం ను కోరారు. నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్ల పై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోటేశ్వరావు డిమాండ్ చేశారు. స్పందించిన జీఎం, భద్రత ప్రమాణాల్లో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని కంట్రోల్ యూనిట్లను ప్రత్యేక కంట్రోల్ రూమ్ కు తరలించే అంశాన్ని పరిశీలించి వెంటనే తగిన ఆదేశాలు జారీ చేస్తామని ఈ ప్రమాద సంఘటన పై పూర్తి విచారణ జరిపించే నాణ్యత లోపాలు నిరక్ష ్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏరియా ఉపాధ్యక్షుడు కోటేశ్వరావు కు జీఎం వెంకటాచారి హామీ ఇచ్చారు. ఈ సంఘటన పరిశీలించిన వారిలో బ్రాంచ్ సెక్రటరీ మురళీకృష్ణ, పిట్ సెక్రటరీలు షణ్ముఖ చారి, శ్రీధర్ ,బిట్టి అశోక్ కుమార్, రాజేష్, తదితరులు ఉన్నారు.

# సత్తుపల్లిలో కాంగ్రెస్ శ్రేణులు నిరసన ర్యాలీ

**కేటీఆర్, తాత మధు దిష్టిబొమ్మలు దగ్ధం....**

**సత్తుపల్లి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

దళిత శాసనసభ్యులు రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అసభ్యకరమైన అనుచిత వ్యాఖ్యలు చేసిన ఖమ్మం ఎమ్మెల్సీ తాత మధు ను బర్తరఫ్ చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహ్నా కమల్ పాష, పట్టణ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు లు తో పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు హాజరై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఆర్టీసీ రింగ్ సెంటర్ వరకు మంగళవారంనిరసన ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం మాజీ మంత్రి కేటీఆర్, ఖమ్మం ఎమ్మెల్సీ తాత మధు దిష్టిబొమ్మలను రింగ్ సెంటర్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు దగ్ధం చేశారు. డాక్టర్ దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ దళితులను చిన్నచూపు చూస్తూ వారిని బహిరంగంగా హేళన చేస్తూ అవమానపరుస్తూ అసభ్యకరంగా దూషిస్తూ దళితజాతిని అవమానపరిచి మాట్లాడిన ఎమ్మెల్సీ తాత మధును బర్తరఫ్ చేయాలని, కెసిఆర్ అసెంబ్లీకి రావాలని డాక్టర్ దయానంద డిమాండ్ చేశారు.



ఆనాడు తెలుగుదేశం పార్టీ తరఫున మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి బిఆర్ఎస్ పార్టీని అనరాని మాటలు మాట్లాడి ఆ పార్టీ అంటే కేసీఆర్ అంటే ఒక మోసపూరిత పార్టీ మనుషులని చెప్పిన మీరు అన్నిపదవులు తెలుగుదేశం పార్టీలో అనుభవించి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలను మోసం చేసి అదే పార్టీలో చేరటం విడ్డూరంగా ఉందని డాక్టర్ దయానంద్ పరోక్షంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర పై ఇరుసుకు పడ్డారు. జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి దామెర రమేష్, కౌన్సిలర్లు గ్రాండ్ మోలాలి, దూదిపాల రాంబాబు, బండారు శరత్, జగన్నాథం శీను, ,కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ అధ్యక్షులు ఆరవపల్లి సందీప్ గౌడ్, తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.

# సత్తుపల్లి మండలంలో మంచినీటి కటకట... భగీరథ నీరు బంద్ ...

**మూడు రోజుల నుంచి**

**ఇబ్బంది పడుతున్న ప్రజలు**

**సత్తుపల్లి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

సత్తుపల్లి మండల వ్యాప్తంగా గత మూడు రోజుల నుంచి త్రాగునీటి సమస్య కోసం గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజు మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీరు ములకలపల్లి మండలం రామచంద్రాపురం గ్రామం వద్ద పంపింగ్ లైన్ లీక్ కావటం వల్ల మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీని ప్రభావం వల్ల సత్తుపల్లి మండలంలోని రామ గోవిందాపురం, గంగారం, రామానగరం, బేతుపల్లి పాకల గూడెం, తాళ్లమడ, మండలంలోని మిగతా అన్ని గ్రామపంచాయతీల్లో మిషన్ భగీరథ నీరు గత మూడు రోజుల నుంచి సరఫరా నిలిచిపోవడం వల్ల త్రాగినీటి కోసం ఆయా గ్రామాలకు చెందిన



ప్రజలు నానాఅవస్థలుపడుతున్నారు. ప్రతి గ్రామపంచాయతీలో పంచాయతీ మోటార్ పైపులైనులతో పాటు, అదనంగా మిషన్ భగీరథ పైప్లైన్ ద్వారా గోదావరి వాటర్ నిత్యం ప్రజలకు త్రాగునీరు సరఫరా అవుతుంది. ఈ ఏడాది ఆశించినంత వర్షాలు లేకపోవడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోవటంతో గ్రామ పంచాయతీలోని నిత్యం అందించే మంచినీరు సైతం లేక ఈ మిషన్ భగీరథ నీటి మీదే గ్రామపంచాయతీలు ఆధారపడవలసి వస్తుంది. దురదృష్టవశాత్తు మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్ అవ్వడం వల్ల ఈ ప్రాంత వాసులకి ఆ పైప్ లైన్ మరమ్మతులు పూర్తయ్యేంతవరకు త్రాగునీటికి ఇబ్బందులు పడవలసిన పరిస్థితి నెలకొంది. మంచినీటి కోసం ప్రజల ఇబ్బంది పడుతున్నారని ఇప్పటికే బేతుపల్లి సర్పంచ్ దొడ్డ రాజేంద్రప్రసాద్ ( అమ్ములు) ప్రత్యేకంగా బాధ్యత తీసుకొని ట్రాక్టర్ సహాయంతో వాటర్ ట్యాంకు ద్వారాగ్రామపంచాయతీల్లోని ప్రజలకు తాగునీరు అందిస్తున్నారు. త్రాగు నీటి కోసం అన్ని గ్రామ పంచాయతీల్లో ఇదే పరిస్థితి నెలకొని ఉందని అయ గ్రామపంచాయతీలోని ప్రజలు పేర్కొంటున్నారు. మిషన్ భగీరథ ఏఈ జస్వంత్ సాయి...సత్తుపల్లి మండలం వ్యాప్తంగా మిషన్ భగీరథ నీరు గత మూడు రోజుల నుంచి సరఫరా కాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మంగళవారం మిషన్ భగీరథ ఏఈ జస్వంత్ సాయి దృష్టికి ప్రభాతవార్త తీసుకెళ్లగా వాస్తవమేనని ములకలపల్లి సమీపంలో రామచంద్రపురం గ్రామం వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ దెబ్బతినడం వల్ల దాన్ని మరమ్మత్తు చేసి అన్ని గ్రామాల ప్రజలకు రేపటి నుంచి తాగునీరు అందిస్తామని ఆయన అన్నారు.




# స్పీకర్ పట్ల దుర్భాసలాడిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీలను సస్పెండ్ చేయండి

**సత్తుపల్లి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**



రాష్ట్ర అసెంబ్లీ ముందు సోమవారం జరిగినటువంటి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై చేసిన దౌర్జన్యం,ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధు సభాపతి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను గంగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండించడం జరిగింది. మండల కాంగ్రెస్ యువ నాయకుడు గంగారం గ్రామ అభివృద్ధి దాత దాసరి మధుమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం గంగారం గ్రామంలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు చేసిన అనుష్క వ్యాఖ్యల పట్ల సర్పంచి కాకర్ల రేవతి, గ్రామ శాఖ అధ్యక్షుడు కావేటి అప్పారావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసనతెలిపారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను బిఆర్ఎస్ నేతలు అత్యంత హేయమైన అసభ్యకరమైన పదజాలంతో దుర్భాషలాడి ప్రజాస్వామ్యానికే మచ్చ తెచ్చారుపోలీసులపై కూడా దాడి చేశారని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు క్షమాపణ చెప్పా లని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో గంగారం సర్పంచ్ కాకర్ల రేవతి గ్రామ శాఖ అధ్యక్షులు కావేటి అప్పారావు ఆధ్వర్యంలో జరగగా పార్టీ నాయకులు కోలగట్ల చెన్నారావు, బండారు మారేశ్వర రావు, కోటమర్తి రమేష్, జల్లిపల్లి వాసుదేవరావు, కరాటే రమేష్, జోహార్ లాల్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్

**సత్తుపల్లిసెప్టెంబర్ 8 ప్రభాతవార్త**



సత్తుపల్లి పట్టణంలో జరిగిన పలు కార్య క్రమాల్లో మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ విజయ్ కుమార్ పాలో ్గన్నారు. పట్టణంలోని మెయిన్ రోడ్లో నూతనంగా ఏర్పాటు చేసిన విక్టరీ సెలూన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ కుమార్ పాల్గొని సెలూన్ను ప్రారంభించారు. అనంతరం సత్తుపల్లి పట్టణం 22వ వార్డుకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ గుమ్మడిదాల మల్లికార్జున రావు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమాల్లో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, పట్టణ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెన్నూరులో పేకాట స్థావరాలపై పోలీసులు దాడి

**కల్లూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త**కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో ఓ ఇంటిలో పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై హారిక తెలిపారు కోడిశాన సర్వేశ్వరరావు, నూకల శ్రీనివాసరావు, షేక్ లాల్ సాహెబ్, చామర్తి రమణ (ముచ్చారం), మొగల్ సాహెబ్ కల్లూరు, నండూరి వెంకటేశ్వరరావు లింగాల, గుర్రాల అయ్యప్ప, కార్తీక్ రెడ్డి వైరా వారి వద్ద నుంచి ఏడు సెల్ ఫోన్లు, నాలుగు ద్విచక్ర వాహనాలతో పాటు 23,800 నగదు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు కల్లూరు పోలీసులు తెలిపారు. పేకాట జూదం కోడిపందాలు లాంటి చట్టానికి వ్యతిరేకంగా ఆటలాడితే ఎలాంటి వారినైనా వదిలేది లేదని కల్లూరు పోలీసులు హెచ్చరించారు. క్రమశిక్షణ పద్ధతిలో జీవించాలని ఎస్సై ప్రజలను కోరారు. చట్టానికి వ్యతిరేకంగా ఎవరు పనిచేసిన సమాచారం అందించాలని అట్టి సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు.

# గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి ప్రతిపాదిత స్థలాల పరిశీలన

**రెండు రోజులుగా ఏఏఐ సాంకేతిక బృందం క్షేత్రస్థాయి పరిశీలన..**

**పరిశీలన వివరాలను కలెక్టర్‌కు వివరించిన బృంద సభ్యులు**





కొత్తగూడెం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కు చెందిన సాంకేతిక నిపుణుల బృందం రెండు రోజులుగా జిల్లాలోని ప్రతిపాదిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, విమానాశ్రయ ఏర్పాటుకు అనుకూలతపై వివిధ సాంకేతిక అంశాలను అధ్యయనం చేస్తోంది. మంగళవారం ములకలపల్లి మండలం తిమ్మంపేటలో జరుగుతున్న సాంకేతిక పరిశీలనను ఏఏఐ బృంద సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ అంకిత్ పర్యవేక్షించారు. జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి సుజాతానగర్ మండలంలోని సీతంపేట, సుజాతానగర్, దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం, ములకలపల్లి మండలంలోని చావరాలపల్లి, దమ్మపేట మండలంలోని పాల్వంచ/దమ్మపేట, చుంచుపల్లి మండలంలోని పెనగడప ప్రాంతాలను ప్రతిపాదిత స్థలాలుగా గుర్తించారు. ఈ ప్రాంతాల్లో విమానాశ్రయ ఏర్పాటుకు అవసరమైన భౌగోళిక, భౌతిక, సాంకేతిక ప్రమాణాలను పరిశీలించేందుకు ఏఏఐ సాంకేతిక బృందం క్షేత్రస్థాయిలో అధ్యయనం చేపట్టింది. ఏఏఐ సభ్యులు భరత్ రెడ్డి, ఎం.డి. ఏవియేషన్ నేతృత్వంలోని సాంకేతిక బృందం ప్రతిపాదిత ప్రాంతాల్లో భూమి స్వభావం, ఎత్తుపల్లాలు, కొండలు, కొండచరియలు, అటవీ ప్రాంతాలు, నీటి ప్రవాహ మార్గాలు, రహదారులు, రైల్వే మార్గాలు, విద్యుత్ లైన్లు తదితర అంశాలను పరిశీలించింది. విమానాశ్రయానికి అత్యంత కీలకమైన రన్‌వే ఏర్పాటుకు అవసరమైన ప్రాంతం, విమానాల రాకపోకలకు సంబంధించిన అప్రోచ్ ప్రాంతం, పరిసరాల్లో ఉన్న అడ్డంకులు తదితర అంశాలపై కూడా సాంకేతికంగా అంచనా వేసింది. కొన్ని ప్రతిపాదిత ప్రాంతాల్లో రైల్వే మార్గం సమీపంలో ఉండటాన్ని కూడా సాంకేతిక బృందం పరిశీలించింది. సత్తుపల్లి గూడ్స్ రైల్వే లైన్ ప్రతిపాదిత ప్రాంతానికి సుమారు 100 నుంచి 120 మీటర్ల దూరంలో ఉన్న ప్రాంతాల్లో రన్‌వే దిశ, విమానాల అప్రోచ్‌కు దాని ప్రభావం తదితర అంశాలను అధ్యయనం చేస్తున్నారు. విమానాశ్రయ స్థల ఎంపికలో కేవలం భూమి విస్తీర్ణం మాత్రమే కాకుండా భూమి ఎత్తుపల్లాలు, రన్‌వే దిశ, విమానాల అప్రోచ్ మార్గం, పరిసర కొండలు, అటవీ ప్రాంతాలు, నీటి ప్రవాహ మార్గాలు, రైల్వే-రహదారి మార్గాలు, విద్యుత్ లైన్లు, గాలి వేగం-దిశ, వర్షపాతం, భూసాంకేతిక పరిస్థితులు వంటి అనేక అంశాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని ఏఏఐ సాంకేతిక బృందం స్పష్టం చేసింది. ఏఏఐ సాంకేతిక సాధ్యాసాధ్యాల నివేదిక, సంబంధిత శాఖల అనుమతులు, భౌగోళిక-పర్యావరణ అంశాలు, భవిష్యత్ కనెక్టివిటీ తదితర అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం మాత్రమే తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ పరిశీలనలో కొత్తగూడెం ఆర్డీవో మధు, సిపిఓ సునీత, ములకలపల్లి తాసిల్దార్ స్వాతి బిందు, ఆర్‌అండ్ బి నాగేశ్వరరావు, సర్వే అధికారు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.రామారావు**

ఖమ్మం వైద్య విభాగం, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త)



ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏ ప్రైవేట్ హాస్పిటల్ అయినా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. రామారావు అన్నారు. మంగళవారంనగరంలోని యలమద్ది ఆసుపత్రిని మంగళ వారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిం చడంతో పాటు, ప్రస్తుతం చికిత్స పొందుతున్న రోగుల కేస్ షీట్లు, మెడికల్ రిపోర్టులను సమగ్రంగా సమీక్షి ంచారు. అనంతరం ఆసుపత్రి లోని స్కానింగ్ సెంటర్ రికార్డులు, ఫారమ్‌ఎఫ్ రిజిస్టర్లను తనిఖీ చేసి, ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

**లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం**

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం తీవ్రమైన నేరమని, ఇటువంటి పరీక్షలు నిర్వహించిన వారు, చేయించుకున్న వారు ఇద్దరూ సమానంగా శిక్షార్హులని హెచ్చరించారు. ఈ హెచ్చరికలకు సంబంధించిన సైన్ బోర్డులను ప్రతి ఆసుపత్రిలో, స్కానింగ్ సెంటర్లలో రోగులకు స్పష్టంగా కనిపించేలా తప్పనిసరిగా ప్రదర్శించాలని, వైద్యుల వివరాల బోర్డులు: ఆసుపత్రిలో సేవలందిస్తున్న వైద్యుల పేర్లు, వారి విద్యార్హతలు, రిజిస్ట్రేషన్ నంబర్లు మరియు వారు ఆసుపత్రిలో అందుబాటులో ఉండే సమయాల వివరాలను రిసెప్షన్ వద్ద డిస్‌ప్లే బోర్డుల ద్వారా ప్రజలకు తెలిసేలా ఉంచాలని, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ: పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నిబంధనలకు అనుగుణంగా బయోమెడికల్ వ్యర్థాల సేకరణ, విభజన, డిస్పోజల్ ప్రక్రియలను పక్కాగా పాటించాలని, ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా ఆసుపత్రులపై చర్యలు ఉంటాయని, రిజిస్ట్రేషన్ !! ప్రమాణాలు: ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం నిర్దేశించిన నిబంధనలు, ప్రమాణాలను క్రమశిక్షణతో తూచా తప్పకుండా పాటించాలని, సరైన అనుమతులు లేకుండా లేదా అర్హత లేని సిబ్బందితో సేవలు అందిస్తే చట్టపరమైన క్రిమినల్ చర్యలు తప్పవని,ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఏ ఆసుపత్రినీ ఉపేక్షి ంచేది లేదని, జిల్లావ్యాప్తంగా నిరంతర ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని డా. డి. రామారావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది సాయి కృష్ణ, ఒ.ఎస్. మరియు ఎలిమద్ది హాస్పిటల్ నుంచి డాక్టర్ రాజేష్ గారు మేనేజ్మెంట్ విభాగం గురించి సురేష్ గారు పాల్గొన్నారు.

# గోదావరి, సాగర్ జలాలను తాగునీటి అవసరాలకు వినియోగించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నీటి ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షించాలి**

**జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి**

**కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహంపై నిరంతరం అప్రమత్తం గా ఉండాలి**

**పల్లెగూడెం ఎన్ఎస్పీ కాలువ పునరుద్ధరణ పనులు, వి.వి. పాలెం డీప్‌కట్ వద్ద జలాలను పరిశీలించిన కలెక్టర్ దివాకర టీఎస్**



ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:

సాగర్, గోదావరి జలాలను తాగునీటి అవసరాలకు వినియోగించాలని ప్రాధాన్యతతో కాపాడుకోవాలని, రైతులు నీటి అవసరమున్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కోరారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పల్లెగూడెం ఎన్ఎస్పీ కాల్వ లింకు కెనాల్ పునరుద్ధరణ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సాగర్ జలాల ప్రవాహాన్ని పరిశీలించి, సాగర్ కాలువ నుంచి ఏదులాపురం చెరువుకు నీటి సరఫరా జరిగే కాలువ, తూము మరమ్మత్తు పనుల పై మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత కాలువ పరిస్థితి, సాగర్ కాలువ నుంచి ఏదులాపురం చెరువు వరకు ఉన్న దూరం, నీటి సాఫీగా ప్రవహించేందుకు అనువైన పరిస్థితులు తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. సాధ్యమైనంత త్వరితగతిన కాలువ, తూము పునరుద్ధరణ పనులను పూర్తిచేయాలని, తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగా సమ న్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలం పరిధిలో నిర్వహిస్తున్న ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ పై ఆరా తీశారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఏ ఒక్కరు మిస్ కాకుండా ప్రతి ఒక్కరిని హియరింగ్ కు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలను అందించేందుకు సైతం చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం డీప్‌కట్ వద్ద జలాల పరిస్థితిని పరిశీలించారు. అధికారులు, ఇంజినీర్లతో ప్రస్తుత నీటి లభ్యత, త్రాగునీటి సంరక్షణ, వివిధ కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం సూపర్ ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో గోదావరి, సాగర్ నుంచి తరలిస్తున్న నీటిని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించాలని, త్రాగునీటి అవసరాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రాధాన్యత క్రమంలో నీటిని వినియోగించాలని అన్నారు. వివిధ కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలని సూచించారు. నీటి ప్రవాహాల్లో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా కాలువలు, రెగ్యులేటర్లు, అవుట్‌లెట్లను నిరంతరం తనిఖీ చేయాలని, నీటి లభ్య తను బట్టి చెరువులను నింపేందుకు సమన్వ యంతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఇరిగేషన్ సీఈ వాసంతి, ఖమ్మం ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్డీవో శ్రీనివాస్, వైరా ఈఈ బాబురావు, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, తహసీల్దార్లు వినయేందర్ రెడ్డి, అరుణ, ఇరిగేషన్ ఏఈ విక్రమ్ తో పాటు పలువురు మున్సిపల్, ఇరిగేషన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి..

**రీ సర్వేను గడువులోగా పూర్తి చేయాలి: కలెక్టర్**

కొత్తగూడెం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



భూ రీ సర్వేను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ నుంచి తహసీల్దార్లు, సర్వే, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మండలాల వారీగా పురోగతిని సమీక్షి ంచారు. గ్రామసభలు నిర్వహించి రైతులకు సర్వే ప్రక్రియపై అవగాహన కల్పించాలని, అనంతరం గ్రామ సరిహద్దుల నిర్ణయం, హద్దుల గుర్తింపు, క్షేత్రస్థాయి సర్వేను ఆలస్యం లేకుండా చేపట్టాలని సూచించారు. లైసెన్స్డ్ సర్వే యర్లు, జీపీఓలు, వీఆర్‌ఓలను సమర్థవంతంగా వినియోగించి రోజువారీ లక్ష్యాలతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సీతారామ ఎత్తిపోతల పథకం డిస్ట్రిబ్యూటరీ కెనాల్‌కు అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూ యజమానులతో సమన్వయం చేసుకుంటూ హద్దులు, రికార్డులను పరిశీలించి నిబంధనల ప్రకారం ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఎస్ఐఆర్‌లో నోటీసుల జారీ, హియరింగ్స్, పత్రాల ఆన్‌లైన్ అప్‌లోడ్‌ను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇప్పటికే హియరింగ్స్ పూర్తయిన కేసుల్లో పత్రాలను వెంటనే అప్‌లోడ్ చేయాలన్నారు. రాబోయే రెండు మూడు రోజుల్లో నోటీసుల జారీ, హియరింగ్స్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేసి, ప్రతి దశను రోజువారీగా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.

# క్రీడా కిరీటం కోసం..కదిలిన విద్యార్థులు.

**క్రీడా స్ఫూర్తితో..విద్యార్థినుల సందడి!**

**మైదానంలో మెరిసిన క్రీడా ప్రతిభ..**

**ఏన్కూరులో ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం.**

**.కబడ్డీ..ఖోఖో..వాలీబాల్..అథ్లెటిక్స్‌లో తలపడిన బాలికలు.నేడు బాలురకు క్రీడా పోటీలు.**

ఏన్కూరు,సెప్టెంబర్ 08, ప్రభాతవార్త

:మండల స్థాయి.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్



2026..2027(ఎస్.జీ.ఎఫ్) క్రీడా పోటీలు ఏన్కూరులో ఉత్సాహభరిత వాతావర ణంలో ప్రారంభమయ్యాయి.మండల కేంద్రమైన ఏనుకూరులోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర పా ఠశాల ప్రాంగణ మైదానంలో 08/09/2026..09/09/2026 రెండు రోజుల పాటు బాలికలు..బాలురకు వివిధ క్రీ డా పో టీలు నిర్వహించనున్నారు.పోటీల్లో భాగంగా..తొలిరోజు మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన బాలిక లకు కబడ్డీ..ఖో ఖో..వాలీబాల్..అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు.ఆయా పాఠశాలల నుంచి పెద్ద సంఖ్య లో విద్యార్థినులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.

పోటీలు ఉత్కంఠభరితంగా సాగడంతో పాఠశాల ప్రాంగ ణం క్రీడా సందడితో కళకళలాడింది.పోటీల ప్రారంభానికి ముందు..విద్యార్థినులతో మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు.అ నంతరం జాతీయ పతాకాన్ని



ఎగురవేసి..జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం క్రీడా పోటీలను మండల వి ద్యాశాఖ అధికారి వాసవి దేవి..తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వేము రాజు ప్రా రంభించారు. బాలికలను మండల విద్యాశాఖ అధికారి.. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు.. ఉపాధ్యాయులు ఏ పా ఠ శాలలకు చెందిన వారిని అడిగి పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వాసవిదే వి మాట్లాడుతూ..క్రీడలు శారీరక..మానసిక వికాసానికి దోహదం చేస్తాయని ఆమె అన్నారు.విద్యార్థులకు చదువు తో పాటు క్రీడా నైపు ణ్యాలను పెంపొందించేందుకు స్కూల్ గేమ్స్ పోటీలు ఎంతగానో దోహదపడతాయని ఆమె అ న్నారు.క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ..ఆత్మవిశ్వాసం..నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని ఆ మె పేర్కొన్నారు.విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో రాణించాలని ఆమె అన్నారు.గ్రామీణ ప్రాంతాలలోని విద్యా ర్థులకు క్రీడలకు అవగాహన కల్పించేందుకు పాఠశాలల స్థాయిలో స్కూల్ ఫెడరేషన్ క్రీడ పోటీలు నిర్వహించడం అ భి నందనీయమని ఆమె అన్నారు.బాలికలు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని ఆమె ఆకాంక్షించారు.

అదేవిధంగా తెలంగాణ గురుకుల బాలుర..జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వేము రాజు మా ట్లాడుతూ..విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు.చదువుతో పా టు క్రీడలకు కూడా విద్యార్థులు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు.క్రీడా పోటీలు విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను..వెలికి తీసేందుకు మంచి వేదికగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.గెలుపోటములను స మానంగా స్వీకరిస్తూ..ముందుకు సాగాలని విద్యార్థులకు ఆయన సూచించారు.ప్రస్తుతం క్రీడారంగంలో కూడా వి ద్యార్థులకు అనేక అవకాశాలు ఉన్నాయని..చిన్న వయసు నుంచే తమకు ఆసక్తి ఉన్న క్రీడల్లో క్రమం తప్పకుండా సాధన చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఆయన తెలిపారు.అదే విధంగా మండల స్థాయి పోటీలలో ప్రతిభ కన బరిచిన బాలికల క్రీడాకారులను జోనల్ స్థాయికి ఎంపికైన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి వాసవి దేవి, ప్రధానో పాధ్యాయుడు వేమురాజు ప్రత్యేక అభినందనలు



తెలిపారు.విద్యార్థులు క్రీడలను ప్రోత్సహించేందుకు ఉ పాధ్యాయులు..తల్లిదండ్రులు తమ వంతు సహకారం అందించాలని వారు కోరారు. నేడు బాలురకు పోటీలు..ఎస్‌జీఎఫ్ మండల స్థాయి పోటీల్లో భాగంగా రేపు మండలంలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న బాలురకు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి తెలిపారు.

ఇందుకోసం సంబంధిత పాఠశాలల నుంచి వి ద్యార్థులు హాజరుకానున్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల విద్యార్థులు,ఎస్.జీ.ఎఫ్ సెక్రటరీ పొ దెం వీరన్న,ఆర్గనైజేషన్ సెక్రటరీ వీర,పీఈటీలు..పీడీలు..బి.రమేష్,బి సక్రం,పి నరనయ్య,ఏ.కృష్ణ,శోభన్,రాజేష్,శారద,సతీష్,సందీప్,తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలను సుమోటుగా స్వీకరించండి

కారేపల్లి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై తీవ్ర దుష్ప్రవద జలంతో వాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని సంబంధిత వ్యక్తులపై సుమోటుగా స్వీకరించి కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీర్ నరేష్ నాయక్ అన్నారు. కారేపల్లి లో మంగళవారం మాట్లాడుతూ ఎస్సీ ఎస్టి లపై వాట్సాప్ మాధ్యమాల ద్వారా సోషల్ మీడియా వేదికగా అవమానించే విధంగా చిల్లర పోస్టులు పెట్టిన ఎవరైనా అవమానించిన ఇతరుల ముందు వారిని అగౌరవపరిచిన ఎస్సీ ఎస్టీ పరిధిలోకి వస్తాయన్నారు. ప్రజా ప్రతినిధులు హుందాగా వ్యవహరించాలని ఒకరి మనోభావాలను కించపరిచే విధంగా ఉండకూడదని అన్నారు. దీనికి బాధ్యులైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కనకయ్య



కామేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:

ఇచ్చిన మాటకు కట్టుబడి బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల వారికి కామేపల్లి మండలానికి అనేక నిధులు తెచ్చి మండల అభివృద్ధి కి కృషి చేస్తున్న మహా వ్యక్తి శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే కోరం కనకయ్య అని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య,కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం పండితాపురంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య 65వ,జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి అత్యంత ప్రియమైన నాయకుడిగా మచ్చలేని నాయకుడిగా,అభివృద్ధి కొరకు మంత్రులు, సీఎం వద్ద ప్రత్యేక నిధులు తెచ్చి అభివృద్ధి చేయడం జరిగిందని,అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే రబ్బానీ పాషా, చల్ల మల్లయ్య, పాటిబండ్ల ప్రసాద్, తురక బిక్షం, బానోతు లక్ష్మ, దేరంగుల రామారావు,బండి ఉపేందర్ జక్కంపూడి వెంకటేశ్వర్లు, మేకల లక్ష్మీనారాయణ, పగిడిపల్లి రాములు,చల్ల మల్లయ్య, అయూబ్, కిషన్, రాజు, గయాజ్, శ్రీను, కుమార్, సంత వ్యాపారస్తులు,బేరగాళ్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# కొత్త మేడేపల్లి పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి

**కంటైనర్ పాఠశాల పనుల పురోగతిపై పరిశీలన..**

ఏన్కూరు,సెప్టెంబర్ 08,ప్రభాత వార్త

:మండల పరిధిలోని మేడేపల్లి గ్రామ శివారు ప్రాంతంలో ఉన్న కొత్త మేడేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటైనర్ పా ఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం..ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ..మరియు



మండల విద్యాశాఖ అ ధికారి వాసవిదేవి మంగళవారం సందర్శించారు.పాఠశాల నిర్వహణ..కంటైనర్ పాఠశాల ఏర్పాట్ల పురోగతి..విద్యా ర్థులకు అందుతున్న విద్యా



సౌకర్యాలను వారు పరిశీలించారు.గ్రామంలో కంటైనర్ పాఠశాల భవన నిర్మాణ పను లు కొనసాగుతున్న..నేపథ్యంలో అప్పటివరకు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పాఠశాలను ప్రతి రో జు సక్రమంగా నిర్వహించాలని సదానందం సూచించారు. ప్రస్తుతం పాకలో కూర్చుని చదువుకుంటున్న విద్యార్థుల దగ్గర కు సదానందం వెళ్లి..విద్యార్థులతో పాఠాలను చదివించారు.తరువాత పాఠం లోని ప్రశ్నలను ఆయన విద్యార్థుల ను అడిగి తెలుసుకున్నారు. కంటైనర్ పాఠశాల పనులు ఎంతవరకు పూర్తయ్యాయి..విద్యార్థులకు అవసరమైన వసతులు అందుబాటులో ఉన్నాయా..అనే అంశాలను జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం పరిశీలించారు.పాఠ శాలలో విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాభ్యాసం..సామర్థ్యం..ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా ఆయన అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా విద్యార్థులకు ప్రభుత్వం అందించాల్సి న యూనిఫాం..షూస్..పాఠ్యపుస్తకాలు తదితర విద్యా సామగ్రి అందాయా లేదా అనే విషయాన్ని ఉపాధ్యాయులను ఆయన అడిగి తెలుసుకున్నారు.వి ద్యార్థుల ప్రగతిపై ఆరా తీసి..విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు.విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా పాఠశాల నిర్వహించాలి..కంటైనర్ పాఠశాల పనులు త్వరలోనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని జిల్లా



విద్యాశాఖ అధికారి సదానం దం తెలిపారు.అప్పటివరకు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పాఠశాల ప్రతిరోజూ సక్రమంగా నిర్వ హించాలని ఆయన సూచించారు.విద్యార్థుల హాజరు..అభ్యసన సామర్థ్యం..ప్రాథమిక విద్యా ప్రమాణాలపై నిరంత రం పర్యవేక్షణ ఉండాలని ఆయన అధికారులకు సూచించారు.మండల విద్యాశాఖ అధికారి వాసవి దేవి మాట్లాడు తూ..విద్యార్థులకు అందాల్సి న అన్ని రకాల విద్యా ఉపకరణాలు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు.పా ఠశాలకు ప్రతిరోజూ ఇద్దరు ఉపాధ్యాయులు హాజరవుతూ విద్యార్థులకు బోధన అందిస్తున్నారని ఆమె వివరించా రు.విద్యార్థుల ప్రగతిని కూడా ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల తో..అధికారులు ముచ్చటించి వారి చదువు..పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలు..అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై చక్కగా చదువుకోవాలని అధికారులు సూ చించారు.అధికారులు..పాఠశాల పరిస్థితులను. క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో విద్యార్థులు..ఉపాధ్యాయులు..త మ సమస్యలను నేరుగా వివరించే అవకాశం లభించింది.ఈ పాఠశాల సందర్శనలో ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృ ష్ణ,కాంప్లెక్స్ సీ.ఆర్.పీ.లచ్చిరాం నాయక్,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళతో.. మహిళల ఆరోగ్యానికి భరోసా

**ముందస్తు పరీక్షలతో మహమ్మారిని ముందే గుర్తింపు**

**మంగళ, గురువారాల్లో ప్రత్యేక వైద్య సేవలు..**

**వేలాది మంది మహిళలకు అండగా ప్రభుత్వ వైద్యం**

**మహిళలు ... మీ ఆరోగ్యం కోసం రెండు రోజులు.. మర్చిపోవద్దు**

**260 మందిలో వివిధ రకాల క్యాన్సర్ గుర్తింపు..**

**చికిత్స, రిఫరల్, ఫాలోఅప్‌తో నిరంతర పర్యవేక్షణ**

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ నిరంతర పర్యవేక్షణలో**

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు**




ఖమ్మం, సెప్టెంబర్08(ప్రభాత వార్త )

మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది. కుటుంబ సభ్యుల ఆరోగ్యం, పిల్లల సంరక్షణ, ఇంటి బాధ్యతల్లో నిత్యం నిమగ్నమయ్యే మహిళలు చాలా సార్లు తమ ఆరోగ్యాన్ని పట్టించుకోవడం మరిచిపోతుంటారు. చిన్నపాటి ఆరోగ్య సమస్యను కూడా నిర్లక్ష్యం చేస్తూ.. తీవ్రమైన సమస్యగా మారిన తర్వాత ఆసుపత్రిని ఆశ్రయించే పరిస్థితులు కనిపిస్తుంటాయి. ముఖ్యంగా క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రారంభ దశలో గుర్తిస్తే సకాలంలో చికిత్స అందించే అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమం ఖమ్మం జిల్లాలో మహిళల ఆరోగ్యానికి ఒక రక్షణ కవచంలా నిలుస్తున్నదని ఆసుపత్రి సూపరిడెంటెండెంట్ డాక్టర్ ఎం.నరేందర్ అన్నారు. మంగళవారంజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పర్యవేక్షణలో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సర్వజన ఆసుపత్రిలో ప్రభుత్వ వైద్య విభాగం సమర్థవంతంగా అమలు చేశారు. జిల్లాలోని సర్వజన ఆసుపత్రిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రతి మంగళవారం, గురువారం నిపుణులైన మహిళా వైద్యులచే మహిళలకు ప్రత్యేకంగా ఉచితంగా ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. ఓపీ నమోదు నుంచి స్క్రీనింగ్, పరీక్షలు, వ్యాధి నిర్ధారణ, అవసరమైన ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫరల్, చికిత్స అనంతరం ఫాలో అప్ వరకు సేవలను అనుసంధానం చేస్తున్నారని తెలిపారు.

**ఇంటి దగ్గర్లోనే.. సమగ్ర ఆరోగ్య పరీక్షలు:**

మహిళలు తమ ఆరోగ్య సమస్యల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ వైద్య కేంద్రాల్లోనే ఆరోగ్య మహిళ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఓపీ నమోదు, ఆన్‌లైన్ డేటా నమోదు, ప్రాథమిక ఆరోగ్య పరీక్షలతో పాటు అవసరాన్ని బట్టి వివిధ రకాల అధునాతన పరీక్షలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా 35 సంవత్సరాలు పైబడిన మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. మామోగ్రామ్, పాప్‌స్మియర్, రక్త పరీక్షలు, ఉదర భాగం అల్ట్రాసౌండ్, ఎక్స్‌రే, ఈసీజీ వంటి పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. రొమ్ములో గడ్డలు వంటి అనుమానాస్పద లక్షణాలను గుర్తించడంతో పాటు అవసరమైన వారికి ఎఫ్ఎన్ఏసీ, కాల్పోస్కోపీ, సర్వైకల్, ఎండోమెట్రియల్ బయాప్సీ వంటి తదుపరి పరీక్షలు నిర్వహిస్తున్నారు. కుటుంబ నియంత్రణ సేవలు, శస్త్రచికిత్స ఓపీ సేవలు, తదితర సేవలు కూడా అందిస్తున్నారు.

**లక్షణాలు వచ్చే వరకు ఎందుకు ఆగాలి?:**

క్యాన్సర్ అంటే భయపడటం కాదు.. ముందుగానే గుర్తించడం ముఖ్యం. ప్రారంభ దశలో వ్యాధిని గుర్తించి సకాలంలో చికిత్స తీసుకుంటే ఆరోగ్య పరిస్థితిని మెరుగు పరుచుకునే అవకాశం ఉంటుంది. ఇదే ఉద్దేశ్యంతో ఆరోగ్య మహిళ కార్యక్రమంలో ముందస్తు స్క్రీనింగ్‌కు ప్రాధాన్యం ఇస్తున్నారు. మామోగ్రామ్, పాప్‌స్మియర్, అల్ట్రాసౌండ్ వంటి పరీక్షల్లో ఏదైనా అనుమానాస్పద ఫలితం వస్తే అక్కడితో వదిలేయకుండా తదుపరి పరీక్షలకు పంపిస్తున్నారు. అవసరమైన చోట బయాప్సీ, ఎఫ్ఎన్ఏసీ, కాల్పోస్కోపీ వంటి పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేస్తున్నారు. నిర్ధారణ అయిన కేసులకు అవసరమైన చికిత్స కోసం హైదరాబాద్‌తో పాటు ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేస్తున్నారు.

**49 వేలకు పైగా ఓపీ సేవలు:**

ఖమ్మం సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. నరేందర్ నిరంతర పర్యవేక్షణ చేస్తూ వైద్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. ఇందుకు ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా అందుతున్న సేవల గణాంకాలే నిదర్శనం. 2023 మార్చి 8 నుంచి 2026 ఆగస్టు 31 వరకు 49,202 ఓపీ సేవలు నమోదయ్యాయి. ఈ కాలంలో 4,900 పాప్‌స్మియర్ పరీక్షలు నిర్వహించగా, 264 కేసుల్లో అసాధారణ ఫలితాలు గుర్తించారు. అలాగే 6,102 మామోగ్రామ్ పరీక్షలు నిర్వహించగా, 973 కేసుల్లో అసాధారణ ఫలితాలు నమోదయ్యాయి. ఉదర భాగానికి సంబంధించిన సమస్యలను గుర్తించేందుకు 9,149 అల్ట్రాసౌండ్ పరీక్షలు నిర్వహించారు. వీటిలో 2,872 కేసుల్లో అసాధారణ ఫలితాలు గుర్తించబడ్డాయి. అనుమానాస్పద ఫలితాలను నిర్లక్ష్యం చేయకుండా తదుపరి వైద్య పరీక్షలకు అనుసంధానం చేయడం ద్వారా వ్యాధిని ముందుగానే గుర్తించే ప్రయత్నం కొనసాగుతోంది.

**పరీక్షలతో ఆగలేదు.. నిర్ధారణ వరకు తీసుకెళ్లారు:**

ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రత్యేకత కేవలం స్క్రీనింగ్ నిర్వహించడంలోనే లేదు. పరీక్షల్లో అనుమానాస్పద ఫలితాలు వచ్చిన మహిళలను తదుపరి స్థాయి పరీక్షలు, వైద్య సేవలకు అనుసంధానం చేస్తున్నారు. ఎఫ్ఎన్ఏసీ, కాల్పోస్కోపీ, బయాప్సీ వంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. కాల్పోస్కోపీ ద్వారా 245 మందికి సేవలు అందించగా, క్రయోథెరపీ సేవలు 22 మందికి అందించారు. ఇలా ఒక మహిళ ఆసుపత్రికి వచ్చినప్పటి నుంచి పరీక్షలు నిర్వహించడం, అనుమానిత కేసును గుర్తించడం, వ్యాధిని నిర్ధారించడం, అవసరమైతే ఉన్నత వైద్య కేంద్రానికి పంపించడం, చికిత్స అనంతరం పర్యవేక్షించడం వరకు ఒక సమగ్ర వైద్య వ్యవస్థగా కార్యక్రమం కొనసాగుతున్నది.

**260 మందిలో క్యాన్సర్ గుర్తింపు:**

ముందస్తు స్క్రీనింగ్ ఎంత కీలకమో ఖమ్మం జిల్లాలో నమోదైన ఫలితాలు తెలియజేస్తున్నాయి. 2023 మార్చి 8 నుంచి ఇప్పటివరకు ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మొత్తం 260 మందిలో వివిధ రకాల క్యాన్సర్ లేదా క్యాన్సర్‌కు సంబంధించిన వ్యాధులు గుర్తించారు. వీరిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా 95 మంది, ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ద్వారా 165 మంది గుర్తించబడ్డారు. గుర్తించిన కేసుల్లో అత్యధికంగా 109 మందిలో రొమ్ము క్యాన్సర్, 82 మందిలో సర్వైకల్ క్యాన్సర్ బయటపడ్డాయి. వీటితో పాటు నోటి క్యాన్సర్, ఉదర భాగానికి సంబంధించిన క్యాన్సర్, అండాశయ మాలిగ్నెన్సీ, జీఈ జంక్షన్ క్యాన్సర్, రెక్టం క్యాన్సర్, ఎండోమెట్రియం క్యాన్సర్, థైరాయిడ్ క్యాన్సర్, కాలేయం, నాలుక, ఎముకలు, ఊపిరితిత్తులు, మూత్రాశయం, గొంతు తదితర ప్రాంతాలకు సంబంధించిన క్యాన్సర్ కేసులు కూడా గుర్తించారు. థైరాయిడ్‌కు సంబంధించిన కేసుల్లో 19 మందిలో క్యాన్సర్ గుర్తించగా, ఫోలిక్యులర్ నియోప్లాజం, పాపిల్లరీ కార్సినోమా వంటి కేసులు కూడా గుర్తించారు. అండాశయ మాలిగ్నెన్సీ, ఇంగ్వైనల్ లింఫ్ నోడ్, సాఫ్ట్ టిష్యూ సార్కోమా, మెటాస్టాసిస్, సర్వైకల్ లింఫ్ నోడ్, వెర్రుకస్ లోయర్ లిప్ వంటి అరుదైన కేసులను కూడా వైద్య బృందాలు గుర్తించాయి. ఎడమ అడ్నెక్సల్ ప్రాంతంలో 7.9 సెంటీమీటర్ల !! 6 సెంటీమీటర్ల పరిమాణంలో గాయం గుర్తించిన కేసును కూడా తదుపరి వైద్య సేవలకు అనుసంధానం చేశారు.

**ఒక్కో కేసుపై ప్రత్యేక శ్రద్ధ:**

క్యాన్సర్ నిర్ధారణతో వైద్య సేవలు ముగియడం లేదు. గుర్తించిన ప్రతి కేసును అవసరమైన చికిత్స కోసం ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేస్తున్నారు. హైదరాబాద్ లో మెరుగైన చికిత్స అవసరమైన వారికి అక్కడి వైద్యసేవలను పొందేలా మార్గనిర్దేశం చేస్తున్నారు. చికిత్స అనంతరం తిరిగి ఫాలో అప్ చేయడం ద్వారా బాధితుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. కీమోథెరపీ, రేడియోథెరపీ వంటి చికిత్సలు పొందుతున్న 260 మంది బాధితులకు క్రమం తప్పకుండా ఫాలోఅప్ సేవలు నిర్వహిస్తున్నారు. చికిత్సలో ఉన్న మహిళలకు అవసరమైన వైద్య సలహాలు, పర్యవేక్షణ అందిస్తూ చికిత్స కొనసాగింపునకు సహకరిస్తున్నారు.

**పొరుగు జిల్లాల నుంచి వచ్చినా.. సేవల్లో వెనుకడుగు లేదు:**

ఖమ్మం ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి మరో నిదర్శనం చుట్టు పక్కల ప్రాంతాలు, పొరుగు జిల్లాల నుంచి కూడా మహిళలు వైద్యం కోసం రావడం. రోగుల సంఖ్య పెరగడంతో పని భారం పెరుగుతున్నప్పటికీ వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్న వనరులతో సేవలను కొనసాగిస్తున్నారు. రోజురోజుకూ పెరుగుతున్న రోగుల సంఖ్యకు అనుగుణంగా సేవలను అందించేందుకు వైద్య బృందాలు సిద్ధంగా ఉంటున్నాయి. వచ్చిన ప్రతి మహిళకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, అనుమానాస్పద కేసులను గుర్తించి, తదుపరి వైద్య సేవలకు అనుసంధానం చేయడంపై దృష్టి సారిస్తున్నారు.

**కలెక్టర్ పర్యవేక్షణలో.. మరింత చేరువగా ప్రభుత్వ వైద్యం:**

జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ పర్యవేక్షణలో జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించడంపై ప్రత్యేక దృష్టి కొనసాగుతున్నది. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో స్క్రీనింగ్ సేవలు సక్రమంగా అందేలా చూడటంతో పాటు, గుర్తించిన కేసులకు తదుపరి వైద్య సేవలు అందడం, అవసరమైన వారికి ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫరల్, చికిత్స అనంతరం ఫాలోఅప్ వంటి అంశాలపై వైద్య విభాగంతో సమన్వయం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా ఆరోగ్య అవగాహన పెంపొందించడం కూడా కార్యక్రమంలో ముఖ్య భాగంగా కొనసాగుతోంది.

**మీ ఆరోగ్యం కోసం రెండు రోజులు.. మర్చిపోవద్దు:**

మహిళలు తమ ఆరోగ్య సమస్యలను దాచుకోవడం లేదా నిర్లక్ష్యం చేయడం వల్ల వ్యాధి ముదిరిన తర్వాత ఆసుపత్రికి వచ్చే పరిస్థితి మారాలి. ఆరోగ్య సమస్య ఉన్నా లేకపోయినా, ముఖ్యంగా 35 సంవత్సరాలు పైబడిన మహిళలు ముందస్తు స్క్రీనింగ్ చేయించుకోవడం అవసరం. ప్రతి మంగళవారం, గురువారం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఆరోగ్య మహిళ సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి. పరీక్షల కోసం కేటాయించే కొద్ది సమయం భవిష్యత్తులో ఎదురయ్యే పెద్ద ఆరోగ్య సమస్యను ముందుగానే గుర్తించేందుకు ఎంతో విలువైనదిగా మారవచ్చు.

**ఆరోగ్య మహిళ.. ప్రతి మహిళకు ఒక అవకాశం..**

కుటుంబం కోసం ఎన్నో త్యాగాలు చేసే మహిళ.. తన ఆరోగ్యం కోసం కూడా కొంత సమయం కేటాయించాలి. నాకు ఏమీ లేదు అని భావించడం కంటే ఒక్కసారి పరీక్ష చేయించుకుందాం అనే ఆలోచన ఎంతో ముఖ్యం. ఒక సాధారణ పరీక్షలోనే దాగి ఉన్న వ్యాధి బయటపడే అవకాశం ఉంది. ముందే గుర్తిస్తే సకాలంలో చికిత్స పొందే అవకాశం కూడా ఉంటుంది. అందుకే ప్రతి మహిళకు ఒక విజ్ఞప్తి !! ఆరోగ్యాన్ని వాయిదా వేయకండి.. పరీక్షలను నిర్లక్ష్యం చేయకండి. ప్రతి మంగళవారం, గురువారం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి. మీ ఆరోగ్యం కోసం మీరు వేసే ఒక్క అడుగు.. మీ కుటుంబ భవిష్యత్తుకు భరోసాగా నిలుస్తుంది.

---

# శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న 400 బుల్లెట్ సైలెన్సర్ల ధ్వంసం

**రోడ్డు రోలర్‌తో సైలెన్సర్లను తొక్కించి ధ్వంసం చేసిన ట్రాఫిక్ పోలీసులుఅడిషనల్ డీసీపీ రామానుజం**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.

శబ్ద కాలుష్యాన్ని సృష్టిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న బుల్లెట్ ద్విచక్ర వాహనాల సైలెన్సర్లపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటున్నట్లు అడిషనల్ డీసీపీ రామానుజం తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా అమర్చిన, అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం చేసుకున్న బుల్లెట్ సైలెన్సర్లను పోలీస్ హెడ్ క్వాటర్స్ లో రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. వాహనదారులు తమ ద్విచక్ర వాహనాలకు కంపెనీ నిర్దేశించిన ఒరిజినల్ సైలెన్సర్లనే వినియోగించాలని, అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను అమర్చుకుని ప్రజలకు అసౌకర్యం కలిగించవద్దని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా అధిక శబ్దంతో వాహనాలు నడపడం, నిబంధనలకు విరుద్ధంగా సైలెన్సర్లను మార్చడం వంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజల ప్రశాంతత, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శబ్ద కాలుష్య నియంత్రణకు పోలీసుల చర్యలు కొనసాగుతాయని ఈ సందర్భంగా తెలిపారు. గతంలో 1654 బుల్లెట్ సైలెన్సర్లను తొలగించి ధ్వంసం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, అప్పలనాయుడు పాల్గొన్నారు.



# ఖమ్మంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై టీఆర్ఎస్ నాయకుల ఫైర్

## అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల ప్రభుత్వ వ్యవహారశైలిని ఖండిస్తూ నిరసన

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,సెప్టెంబర్ 07:**

కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ చేపట్టిన వారం రోజుల కార్యాచరణలో భాగంగా చివరి రోజు మంగళవారం ఖమ్మం జెడ్పీ సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రాలను సమర్పించి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం నగర మాజీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ గ్రంథాలయ చైర్మన్ కమర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు గడిచినా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన మాటలను నమ్మి మోసపోయిన అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని అన్నారు. గ్రామాల్లోకి వెళ్తే కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీసే పరిస్థితి ఏర్పడిందని, ప్రజల ఆగ్రహాన్ని ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించాలని సూచించారు.

**మహిళా ఎమ్మెల్యేల పట్ల వ్యవహరించిన తీరు**



**అత్యంత అవమానకరం**

అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును వారు తీవ్రంగా ఖండించారు.నిన్న అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరు యావత్ తెలంగాణ ప్రజానీకం తలదించుకునేలా చేసింది. ముఖ్యంగా మహిళా శాసనసభ్యుల పట్ల వ్యవహరించిన తీరు మహిళా సమాజాన్ని కించపరిచే విధంగా ఉంది..” అని మండిపడ్డారు.అసెంబ్లీలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలపై, ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నలు అడుగుతుంటే వాటికి సమాధానం చెప్పకుండా సమస్యను పక్కదారి పట్టించేందుకు ప్రభుత్వం అనవసరమైన డ్రామాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, సరైన సమయంలో ప్రజలే ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు.

**అర్ధరాత్రి అరెస్టులు.. కక్షపూరిత కేసులు పెట్టడం సరికాదు**

తెల్లవారుజామున బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం, వారిపై కక్షపూరితంగా కేసులు నమోదు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ప్రతిపక్ష నాయకులు బయటికి రావాలని, ర్యాలీలు నిర్వహించాలని పిలుపునివ్వడం బహుశా ఈ దేశ రాజకీయ చరిత్రలోనే ఒక ముఖ్యమంత్రి ఆలోచించిన దిక్కుమాలిన ఆలోచన. ప్రజల తరఫున ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రశ్నిస్తుంటే, వాటిని తట్టుకోలేక ప్రభుత్వం ఇలాంటి వెకిలి చేష్టలకు పాల్పడుతోంది..” అని విమర్శించారు.ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ ఎక్కడికక్కడ ప్రభుత్వాన్ని నిలదీస్తుందని, ప్రజల గొంతుకగా తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని ప్రజలకు ఇచ్చిన హామీలు, గ్యారెంటీలను అమలు చేయాలని, ప్రజలకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ..మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్, మాజీ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు శీలంశెట్టి వీరభద్రం, పల్లా రోజ్‌లీనా, దండా జ్యోతి రెడ్డి, బుడిగం శ్రీను మచ్చ నరేందర్, కనకం, పాలడుగు పాపారావు, భద్రయ్య, మాజీ కౌన్సిలర్లు కొప్పెర నరసింహారావు, జక్కుల లక్ష్మయ్య,దడాల రఘు, జేఏసీ నాయకులు బిచ్చల తిరుమలరావు, మేకల సుగుణ రావు ,మాజీ నగర యూత్ అధ్యక్షుడు దేవబక్తిని కిషోర్ ,మాటూరి లక్ష్మీనారాయణ ,షకీన తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తాతా మధు దిష్టిబొమ్మ దగ్ధం

**పెనుబల్లి, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త**



తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై సోమవారం హైదరాబాద్ లోని అసెంబ్లీ ఆవరణలో ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం వియంబంజర సెంటర్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తాతా మధు దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు ఒక దళిత స్పీకర్ పైన అసభ్యకరమైన పదజాలంతో దూషించటం పట్ల ఎమ్మెల్సీ తాత మధు పై తగు చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వంది వెంకటేశ్వరరావు,సత్తుపల్లి డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథం, వియం బంజర సర్పంచ్ ప్రసాద్, గంగదేవిపాడు సర్పంచ్ రాదాకృష్ణ,కారాయి గూడెం సర్పంచ్ వంకాయల పాటి వెంకటేశ్వరరావు,రాజబోయన కోటేశ్వరరావు,ఈడా కమలాకర్ రావు, కరీముల్లా, మేకతొట్టి కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో చంద్రశేఖర్

**కల్లూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త**



మండల పరిధిలోని చిన్నకోరుకొండి బీసీ హాస్టల్ ను ఎంపీడీవో చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని వంటలు రుచికరంగా అందించాలని లేకుంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందని వార్డెన్ కి హెచ్చరించారు. విద్యార్థులతో పాటు భోజనం చేశారు. స్టోర్ రూము,వంట గదులను పరిశీలించారు..వాష్ రూములూ, మూత్రశాలలు శిథిలావస్థకు చేసినందున పై అధికారులకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.

# వేంసూరు లో బీఆర్ఎస్ పోరుబాట...

## కాంగ్రెస్ ప్రభుత్వంపై సండ్ర,వెంకట వీరయ్య ఫైర్

**వేంసూర్,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త.**

అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు పై జరిగిన ప్రభుత్వ దాడిని ఖండిస్తూ ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గ వేంసూరు మండలంలో మంగళవారం రోజు బీఆర్ఎస్ శ్రేణులు భారీ ఆందోళన చేపట్టాయి.మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో మర్లపాడు పార్టీ కార్యాలయం నుంచి వేంసూరు వరకు నల్ల జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళలు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చినట్లు కూడా వార్తలు వెలువడ్డాయి.ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.ప్రజా సమస్యలను అసెంబ్లీ లో చర్చకు రాకుండా పక్కదారి పట్టించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ కు



పాల్పడుతోందని విమర్శించారు.బీఆర్ఎస్ కు తెలంగాణ శాసనసభ,స్పీకర్ పదవి పట్ల పూర్తి గౌరవం ఉందని,స్పీకర్‌ను లేదా శాసనసభను అవమానించడం తమ పార్టీ ఉద్దేశం కాదని స్పష్టం చేశారు.ప్రతిపక్షాలకు ప్రజా సమస్యలపై నిరసన తెలిపే హక్కు ఉందని సండ్ర అన్నారు.పార్లమెంట్‌లో నల్ల దుస్తులతో కాంగ్రెస్ నేతలు నిరసన తెలిపిన సందర్భాలను ప్రస్తావిస్తూ.తెలంగాణలో బీఆర్ఎస్ నేతలు నల్ల దుస్తులతో నిరసన తెలిపితే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు.అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనలో బీఆర్ఎస్ నేతలు,మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆయన తీవ్రంగా ఖండించారు.మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించారన్నది బీఆర్ఎస్ ఆరోపణ కాగా,ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని సండ్ర డిమాండ్ చేశారు.వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన హామీలు అమలు కాలేదని సండ్ర విమర్శించారు. ఆరు గ్యారెంటీలు,13 డిక్లరేషన్లు,420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.మహిళలకు నెలకు రూ.2,500, ఉద్యోగాలు,నిరుద్యోగ భృతి,మెగా డీఎస్సీ,జాబ్ క్యాలెండర్, విద్యార్థులకు స్కూటర్లు,కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లో తులం బంగారం, పేదలకు ఇళ్ల వంటి హామీలను నెరవేర్చాలని కోరారు.రైతు భరోసా,రైతు బీమా,యూరియా సమస్యలపై కూడా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలు ,రైతులు, విద్యార్థులు,నిరుద్యోగులు,దళితులు సహా అన్ని వర్గాల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు.ప్రజా సమస్యలు, హామీల అమలు కోసం బీఆర్ఎస్ పోరాటం ఇక్కడితో ముగియదని,మరింత ఉధృతం చేస్తామని సండ్ర వెంకట వీరయ్య స్పష్టం చేశారు.మండు టెండను సైతం లెక్కచేయకుండా నిరసనకు తరలివచ్చిన మహిళలు,కార్యకర్తలు,అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ప్రజా సమస్యలకు సంబంధించిన పలు వినతిపత్రాలను అధికారులకు సమర్పించారు.

# ఎమ్మెల్సీ తాత మధుని వెంటనే సస్పెండ్ చేయాలి

## కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్

**కల్లూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త**



తెలంగాణ శాసనసభ దళిత స్పీకర్ (గడ్డం ప్రసాద్ కుమార్) పై అనుచిత, అవమానకర వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధును వెంటనే ఎమ్మెల్సీ పదవి నుంచి సస్పెండ్ చేయాలని కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న దళిత నాయకుడిపై ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడిన తీరు అత్యంత హేయమైనదని, ఇది దళిత సమాజాన్ని మరియు రాజ్యాంగ వ్యవస్థలను అవమానించడమేనని పేర్కొన్నారు. దళిత స్పీకర్‌కు మరియు దళిత సమాజానికి తాతా మధు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో విమర్శలు ఎదుర్కొంటున్న నాయకులకు మరియు బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# దమ్మపేటలో కాంగ్రెస్ ర్యాలీ

## పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత

**దమ్మపేట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ దమ్మపేటలో కాంగ్రెస్ కార్యకర్తలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని పోలీసులు అడ్డుకోవడంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. అనంతరం కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కక్కిరాల రమేష్, చిన్న శెట్టి యుగంధర్, అత్తులూరి వెంకట రమణ, కెవి , పగడాల రమాదేవి రాంబాబు, చిన్న శెట్టి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



# పుష్కర వనం లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ కోసం భూముల పరిశీలన

**అనుమతులు, మౌలిక వసతులపై ఏఏఐ బృందాల పరిశీలన**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించి కీలక ముందడుగు పడింది. బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాకలోని పుష్కర వనం పరిధిలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అనువైన భూములను ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ)కి చెందిన రెండు ప్రత్యేక బృందాలు మంగళవారం పరిశీలించాయి. ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూముల లభ్యత, స్థల అనుకూలత, పరిసర పరిస్థితులు, భవిష్యత్ మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన అంశాలను బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు తెలిసింది. అలాగే విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన వివిధ రకాల అనుమతులు, సంబంధిత శాఖల నుంచి తీసుకోవాల్సిన క్లియరెన్స్‌లపై కూడా అధికారులు వివరాలు సేకరించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఆర్డీవో తదితర అధికారులు పాల్గొని ఏఏఐ బృందాలకు అవసరమైన సమాచారం అందించారు. సారపాక ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు ప్రతిపాదనపై ఏఏఐ బృందాల క్షేత్రస్థాయి పరిశీలనతో జిల్లా ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

# తాతా మధు వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ భారీ ర్యాలీ

**బూర్గంపహాడ్‌లో ఆందోళ ఎమ్మెల్సీని భర్తరఫ్ చేయాలి**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆరోపిస్తూ బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పూలపెల్లి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తాతా మధు వ్యాఖ్యలు దళితులను అవమానించేలా ఉన్నాయని ఆరోపించారు. ఎమ్మెల్సీ ని వెంటనే భర్తరఫ్ చేసి, తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ దళిత వ్యతిరేక వైఖరిని అవలంబిస్తోందని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ నేతల వ్యవహారశైలిపైనా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బట్టా విజయగాంధీ, జిల్లా లీగల్ సెల్ అడ్వైజర్ భజన సతీష్‌కుమార్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వారాల వేణు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల హరీష్‌యాదవ్, సర్పంచులు మందా నాగరాజు, తాటి వాణి, శర్నా నాగమణి, బొల్లి నిరోష, పూనెం సురేంద్ర, ఉపసర్పంచులు గుండె వెంకన్న, మోహన్, దిశ కమిటీ సభ్యుడు బానోత్ మురళీకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బెల్లంకొండ వాసుదేవరావు, ఎస్సీ సెల్ ఇన్‌చార్జి కొట్టే అనిల్‌కుమార్, మహిళా నాయకురాలు ఆవుల వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



# స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 8)



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాత మధుపై కఠినంగా చర్యలు తీసుకోవాలని అతని సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మీ నగరం గ్రామంలోని ప్రధాన రహదారిపై మంగళవారం ఆ పార్టీ కార్యకర్తలు నాయకులు నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పిసిసి రాష్ట్ర కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని అన్నారు ప్రజాస్వామ్యంపై బీఆర్ఎస్ పార్టీకి నిజమైన గౌరవం ఉంటే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేసి ఆయన వ్యాఖ్యలపై పార్టీ అధిష్ఠానం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని దుర్గా ప్రసాద్ డిమాండ్ చేశారుదళిత సామాజిక వర్గానికి చెందిన స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలపై సమగ్ర విచారణ జరిపి, నేరం రుజువైతే ఎస్సీ/ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలని రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కాపాడటం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత అని అన్నారు ఈ విషయంలో ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకొని ఎమ్మెల్సీ పదవి నుంచి తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు అవసరమైతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున నిరసనలు దీక్షలు చేపడతామని స్పష్టం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధు బిఆర్ఎస్ పార్టీపై వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పిలక వెంకటరమణారెడ్డి జిల్లా కార్యదర్శి లంక శ్రీనివాసరావు జిల్లా మీడియా అండ్ కమ్యూనికేషన్ చైర్మన్ కను బుద్ది దేవ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కుసిన రవికుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోటుపల్లి నటరాజస్వామి మట్టా శివాజీ గడ్డం బాలాజీ కెల్లా శేఖర్ కుర్సం మారయ్య లంకా శివకుమార్ సందీప్ రెడ్డి యంబడి అర్జున్ రావు యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి కోర్స జంపన్న దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పచ్చదనం జీవవైవిధ్యం సహజ వనరులపై అవగాహన

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 8)



ఐ టి సి ఎం ఎస్ కె మైరాడ వారి ఆర్థిక సహకారం తో జీవవైవిధ్యం అభివృద్ధి కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం దుమ్ముగూడెం మండలం నారాయణ రావు పేట పంచాయతీ గంగవరం గ్రామములో మంగళవారం జరిగింది ఈ సందర్భంగా మైరాడ సంస్థ ప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ పచ్చదనం జీవవైవిధ్యం నేల తేమ మరియు స్థానిక మైక్రోక్లైమేట్‌ను మెరుగుపరచడానికి వివిధ రకాల చెట్ల జాతులను నాటడంపై ప్రజలకు అవగాహన కల్పించారు చెట్ల కవచం నీడను అందిస్తుందని స్థానిక ఉష్ణోగ్రత మరియు తేమను నియంత్రించడంలో సహాయపడుతుందని సహజ వనరులను సంరక్షి ంచడం సాధారణ భూమి యొక్క పర్యావరణ స్థితిని మెరుగుపరచడం పక్షులు మరియు ఇతర స్థానిక వన్యప్రాణులకు మద్దతు ఇవ్వడం దీర్ఘకాలిక వాతావరణ స్థితిస్థాపకతకు దోహదం చేయడాన్ని లక్ష్యంగా చేసుకొని ఈ అవగాహన కార్యక్రమం మాలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు స్థిరమైన జీవవైవిధ్య ప్రయోజనాలను సాధించడానికి సమాజ భాగస్వామ్యం నాటిన చెట్ల సరైన నిర్వహణ ముఖ్యమైనదని గ్రామస్తులకు తెలిపారు ఈ కార్యక్రమంలో నారాయణరావుపేట సర్పంచ్ ఆదినారాయణ ఉప సర్పంచ్ నూపా రాధ పంచాయతీ సెక్రటరీ సురేందర్ నారాయణరావుపేట ఏ బి సి గ్రూప్ సభ్యులు,రైతులు మైరాడ సి ఓ లు రాజు శాంతి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ ముత్యాలమ్మ గుడికి పోటెత్తిన భక్తులు

## అమ్మవారి తాంబూలాలు అందుకున్న మహిళలు

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 8)

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలిసియున్న గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు శ్రావణమాసం చివరి మంగళవారం రోజున అమ్మవారి దేవాలయం తరపున ఆడపడుచులకు తాంబూలాలు అందించే కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వహించింది ఈ సందర్భంగా సుదూర ప్రాంతాల నుండి అనేకమంది భక్తులు దుమ్ముగూడెం లో వెలసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి తీర్థప్రసాదాలు తాంబూలాలను స్వీకరించారు ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఆలయ కమిటీ అధ్యక్షుడు బైరెడ్డి సతీష్ కమిటీ సభ్యులు దేవాలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు అమ్మవారి తాంబూలాలను అందుకోవడం ఎంతో సంతృప్తినిచ్చిందని పలువురు ఆడపడుచులు ప్రభాతవార్తకు తెలిపారు అమ్మవారి తాంబూలాలైన పసుపు కుంకుమ గాజులు రవికల బట్ట ప్రసాదాన్ని దేవాలయం తరపున మహిళలకు అందించారు. గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంపై దాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

**కేసీఆర్ ఇంటి ముట్టడి..**

**ఎమ్మెల్యేలు, మహిళా ఎమ్మెల్యేలపై దాడికి బీఆర్ఎస్ నిరస**

**బూర్గంపహాడ్‌లో మానవహారం..**

**భారీగా పాల్గొన్న నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇంటి ముట్టడి ఘటనతో పాటు ఎమ్మెల్యేలు, మహిళా ఎమ్మెల్యేలపై దాడులను నిరసిస్తూ బూర్గంపహాడ్ మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టి అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాజకీయంగా విభేదాలు ఉన్నప్పటికీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రతినిధులపై దాడులకు పాల్పడటం సమర్థనీయం కాదన్నారు. ముఖ్యంగా మహిళా ఎమ్మెల్యేలపై దాడి చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని పేర్కొన్నారు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధుల గౌరవానికి భంగం కలిగించే చర్యలను అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో రాజకీయ కార్యక్రమాలు నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాప్రతినిధులపై దాడులు చేయడం ద్వారా ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీయవద్దని కోరారు. మహిళా ప్రజాప్రతినిధులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఘటనలకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు కొవ్వొత్తులు చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. మానవహారం ద్వారా తమ నిరసనను వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేటీపీఎస్ యాష్ టెండర్ల సమస్యను రాష్ట్ర అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లిన పానిశెట్టి

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:



కేటీపీఎస్ యాష్ టెండర్ల విధానంతో స్థానిక చిన్న కాంట్రాక్టర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావును హైదరాబాద్‌లో కలిసి పానిశెట్టి వెంకటేశ్వర్లు వినతిపత్రం సమర్పించారు. యాష్ టెండర్లను చిన్న లాట్లుగా విభజించి స్థానిక కాంట్రాక్టర్లకు అవకాశం కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాంపురి నాగేంద్రబాబు, భట్టు మధు, గడ్డె అశోక్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలో కాంగ్రెస్ నాయకుల పూజలు



**కామేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదినం ను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ దేవాలయంలో మంగళవారం నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే కనకయ్య నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి ఇల్లందు నియోజకవర్గ ప్రజలతో పాటు ముఖ్యంగా కామేపల్లి మండల ప్రజలకు విశేష సేవలు అందించాలని అందుకు సంపూర్ణ సహకారము తోడ్పాటు అమ్మవారు ఇవ్వాలని వేడుకున్నారు.అనంతరం భారీ కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే జన్మదినోత్సవ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ బాబు, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, రాయల లక్ష్మయ్య, సర్పంచ్ ఇట్టా శ్రీనివాసరావు, తోటకూరి శ్రీనివాసరావు, బాబు, గుడివాడ శ్రీనివాస్, అజ్మీర శివ, అజ్మీర కృష్ణ, చామంతుల విశ్వనాథం, బాసు నాయక్, కిన్నెర నాగయ్య, మధ్యాహ్నపు రమేష్, వరి కోళ్ల సైదులు, భూక్య లక్ష్మణ్, నల్లమోతు వెంకట నరసయ్య, దేవేండ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల లో రైతు పొలం బడి



**కామేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామం లో కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం, హైదరాబాద్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బసవన్నప్ప ఆధ్వర్యంలో మిరప లో రైతు పొలంబడి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. బసవన్నప్ప మిరప లో పొలంబడి ఉద్దేశాన్ని వివరించారు.ఉదయ శంకర్



మాట్లాడుతూ రాబోవు కొన్ని వారాల పాటు జరగబోయే పొలంబడి కార్యక్రమాలలో ఎలాంటి తరగతులు ఉంటాయో రైతులకు వివరించారు. డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి వేణు మాట్లాడుతూ రైతులందరూ తమ కోసం నిర్వహించబడే ఈ కార్యక్రమానికి ప్రతి వారం రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి దీపక్,ఉద్యానవన శాఖ విస్తరణ అధికారి సత్యేంద్ర,గ్రామ పెద్దలు గ్రామ రైతులు పాల్గొన్నారు. రైతులు అందరూ ఈ పొలంబడి కార్యక్రమాన్ని స్వాగతించారు.

### 13న హైదరాబాదులో జరిగే ఆర్యవైశ్య ఆత్మగౌరవ

# భవన భూమి పూజకు తరలిరండి



**గాంధీచౌక్, ప్రభాతవార్త సెప్టెంబర్ 8**

ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో వచ్చే ఆదివారం 13 వ తేదీ హైదరాబాదు ఉప్పల్ బగాయత్ లో జరగబోవు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన భూమి పూజ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొనాలని నాయకులు కోరారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నందున రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ పిలుపుమేరకు మన ఖమ్మం జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొనాలని సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం పులిపాటి ప్రసాద్ రావు, వనమా విశ్వేశ్వరరావు, చారుగుండ్ల లక్ష్మీ నరసింహమూర్తి,జిల్లా పాలకవర్గం గోళ్ళ రాధాకృష్ణమూర్తి, వనమా కిరణ్ కుమార్, నూకల శ్రీనివాస్ ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ నుండి అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ వారి పాలకవర్గం, తెలంగాణ రాష్ట్ర వివిధ కమిటీలలో పని చేస్తున్న నాయకులు, వైరా మండలం, కల్లూరు మండలం సత్తుపల్లి మండలం వేంసూరు మండలం మధిర మండలం బోనకల్ మండలం చింతకాని మండలం నేలకొండపల్లి మండలం ముదిగొండ మండలం రఘునాధపాలెం మండలం నుండి ఆయా మండలాల అధ్యక్షులు వారి కార్యవర్గం ఆర్యవైశ్య నాయకులు హాజరైనారు.



# కోతుల దండయాత్ర..గజగజ వణుకుతున్న గ్రామాలు!

**జనావాసాలే అడ్డాగా కోతుల స్వైర విహారం.**

**. పంటలపై పంజా.**

**.రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న వానరాలు.**

**ఇంటి ముంగిట్లోనూ భయం..**

**పొలాల్లోనూ నష్టం..**

**పట్టించుకోని అధికారుల తీరుపై గ్రామస్తుల ఆగ్రహం.**

**ఏన్కూరు, సెప్టెంబర్ 08, ప్రభాత వార్త**

:ఒకవైపు పంటలను కాపాడుకునేందుకు రైతుల తిప్పలు..మరోవైపు ఇళ్లలోకి చొరబడుతున్న కోతుల బెడ! ఒక ప్పుడు రామాయణంలో లంకపై వానర సేన దండయాత్ర గురించి విన్నాము.కానీ ఇప్పుడు ఏన్కూరు మండల వ్యా ప్తంగా ఏ గ్రామాల్లో చూసిన అన్నింటికంటే..కోతులు ఎక్కువగా కనిపిస్తున్నాయి.గ్రామాలలో కోతుల సంచారం ప్రజ లకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది.దీంతో బెంబేలెత్తిపోతున్నారు.గుంపులు గుంపులుగా పల్లెలు..గ్రామా ల్లోకి చొరబడుతున్న వానర మూకలు(కోతులు)ఇళ్ల పరిసరాల్లో స్వైర విహారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.గుంపుగా వస్తూ ఇంటి తలుపులు తీసుకొని ఇళ్లల్లోకి చొరబడుతున్నాయి.ఇళ్లలోని వస్తువులు కూరగాయలు..బియ్యం..పప్పులు.. ఫ్రిజ్ లలో..వంటింటి డబ్బాలోని..ఆహార పదార్థములను ఎత్తుకెళ్లడంతో పా టు..ఎదురు తిరిగిన వారిపై దాడులకు పాల్పడుతున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇండ్లలోకి చొరబడ్డ సమయంలో ఎవరైనా వాటికి ఎదురు తిరిగి బెదిరించడానికి చూస్తే మనుషులపై తిరిగి దాడి చేసి గాయ పరుస్తున్నాయంటూ పేర్కొంటు న్నారు.శునకాలు సైతం కోతులకు భయపడి పారిపోతున్నాయి.పాఠశాలలకు వెళ్లే చిన్నారులు పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. పిల్లల చేతుల్లో టిఫిన్ బాక్సు లు..బిస్కెట్



ప్యాకెట్లు కనిపి స్తే కోతులు వాటిని లాక్కెళ్లేందుకు వెంబడిస్తున్నాయని తల్లిదండ్రులు చెబుతున్నారు.కోతుల దాడుల భయంతో చి న్నారులను ఒంటరిగా బయటకు పంపించేందుకు జంకుతున్నారు.పంటలే లక్ష్యంగా వానరాల దాడి..పొలాల్లోకి చేరుతున్న కోతుల గుంపులు పంటలను నాశనం చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.క ష్టపడి సాగు చేసిన పంట చేతికందే సమయంలో కోతుల బెడద తీవ్ర నష్టాన్ని మిగులుస్తోందని వాపోతున్నారు.పం టలను కాపాడుకునేందుకు రైతులు పొలాల వద్దే కాపలా కాయాల్సి న దుస్థితి నెలకొందని చెబుతున్నారు. పండ్ల తో టలు.. కూరగాయలు.. ఇతర పంటలను కోతులు తినడంతో పాటు కొమ్మలు విరిచేస్తూ తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని వాపోతున్నారు. ఇప్పటికే సాగు ఖర్చులు పెరిగి. ఇబ్బందులు పడుతున్న రైతులకు కోతుల బెడద మరింత భారంగా మారిందని అంటున్నారు. జనావాసాల్లో యథేచ్ఛగా సంచారం..కేవలం పంట పొలాలకే పరిమితం కాకుండా కోతులు గ్రామాల్లోని ఇళ్ల మధ్యలోకి సైతం చొరబడుతు న్నాయి.వానర మూకలు ఇళ్లపైకి ఎక్కడం.. ఆవరణల్లోకి రావడం..ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం వంటి ఘటనలు నిత్యకృత్యం గా మారాయని స్థానికులు చెబుతున్నారు.కోతుల గుంపులను చూసి చిన్నారులు..వృద్ధులు బయటకు రావాలంటే నే జంకుతున్న పరిస్థితి నెలకొంది.కొన్ని సందర్భాలలో కోతులు దాడికి పాల్పడే ప్రమాదం ఉండటంతో ప్రజలు అప్ర మత్తంగా ఉండాల్సి న పరిస్థితి ఏర్పడుతుంది.తప్పని పరిస్థితుల్లో ఇళ్లలో నుంచి బయటకు వెళ్ళేటప్పుడు చేతిలో కర్రలు పట్టుకుని వెళ్లాల్సిందే దుస్థితి నెలకొంటుందని పలువురు వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయం..కోతులు గుంపులుగా సంచరిస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సి వస్తోంది.ఒక్కసారిగా దాడికి దిగితే పరి స్థితి ఏమిటన్న భయాందోళనలు గ్రామస్తుల్లో నెలకొన్నాయి.సమస్యను ముందుగానే పరిష్కరించకపోతే ప్రమాదా లు చోటుచేసుకునే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం.. కోతులు సమస్య రోజు రోజుకు తీవ్రమవుతున్నా



సంబంధిత అధికారులు శాశ్వత పరిష్కారం చూపడం లేదని గ్రా మస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కోతుల బెడదపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా సమస్యకు శాశ్వ త పరిష్కారం కనిపించడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు.సమస్య తీవ్రత తెలిసినా అధికారులు పట్టిం చుకోకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజలకు..రైతులకు నష్టం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఇకనైనా మేల్కొంటారా..?కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని ప్రజలు డి మాండ్ చేస్తున్నారు.కోతులను సురక్షితంగా పట్టుకుని అటవీ ప్రాంతాలకు తరలించాలని కోరుతున్నారు.

# పాల్వంచ మండల స్థాయి సమావేశంలో గ్రామాల సమస్యలపై విస్తృత చర్చ.

**గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**కొత్వాల శ్రీనివాసరావు**

**ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి.**

పాల్వంచ,సెప్టెంబర్ 8,ప్రభాత వార్త:



పాల్వంచ మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం రెండో మండల స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు.సమావేశానికి మండల స్పెషల్ ఆఫీసర్ జి.శ్రీనివాసరావు,ఎల్ఎస్సీఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.సమావేశంలో ఎంపీడీవో పి. రాజారావు మాట్లాడుతూ,గత మండల స్థాయి సమావేశంలో ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన పలు సమస్యలను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించినట్లు తెలిపారు.మండలంలోని అభివృద్ధి పనులు,సంక్షేమ కార్యక్రమాల అమలు,వివిధ ప్రభుత్వ పథకాల పురోగతిపై శాఖల అధికారులు తమ తమ ప్రగతి నివేదికలను సమావేశంలో వివరించారు.ఈ సందర్భంగా ఎల్ఎస్సీఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ,మండల స్థాయి సమావేశం వంటి కీలక సమావేశాలకు గైర్హాజరయ్యే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,ఇకపై ఏ శాఖ అధికారి కూడా సమావేశాలకు గైర్హాజరు కాకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సమావేశానికి విద్యాశాఖ,ఆర్అండ్బీ,ఎక్సైజ్,రెవెన్యూ,నీటిపారుదల శాఖలకు చెందిన అధికారులు హాజరుకాకపోవడం సమావేశంలో చర్చనీయాంశంగా మారింది.అనంతరం మండలంలోని వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న తాగునీరు,రహదారులు,విద్యుత్,పారిశుద్ధం,డ్రైనేజీ తదితర మౌలిక వసతుల సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.ఆయా సమస్యలపై సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించి,త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని సర్పంచులు కోరారు.సమావేశంలో పాల్గొన్న అధికారులు సర్పంచులు ప్రస్తావించిన సమస్యలను పరిశీలించి,ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు,మండల స్థాయి సిబ్బంది,గ్రామపంచాయతీల సర్పంచులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి.

**సీఐ రవీందర్.**

**బయ్యారం,ప్రభాతవార్త,సెప్టెంబర్ 8.** బయ్యారం పోస్టుమెట్రిక్ హాస్టల్‌ను గార్ల బయ్యారం సీఐ రవీందర్,ఎస్ఐ ప్రశాంత్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాస్టల్‌లోని పరిసరాలు, విద్యార్థుల వసతి సౌకర్యాలు, భోజన ఏర్పాట్లు,మెనూ తదితర అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు.గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్ ,మెసేజ్‌లు,లింకులు, సోషల్ మీడియా ఖాతాలు,ఆన్‌లైన్ మోసాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు.వ్యక్తిగత వివరాలు,బ్యాంక్ ఖాతా సమాచారం,ఓటీపీలు,పాస్‌వర్డ్‌లు ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు.అదేవిధంగా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల ఆరోగ్యం,చదువు,కుటుంబం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు.అనంతరం సీఐ రవీందర్,ఎస్ఐ ప్రశాంత్ బాబు విద్యార్థులతో కలిసి హాస్టల్‌లో భోజనం చేశారు. విద్యార్థులతో కలిసి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు,వారికి పోలీసుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా కల్పించారు.




# తాత మధు దిష్టిబొమ్మ దహనం

**ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ డిమాండ్**

పాల్వంచ, సెప్టెంబర్ 8,ప్రభాత వార్త:

పాల్వంచ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగిరెడ్డి భువనసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పాల్వంచ రూరల్ పరిధిలోని కొత్తగూడెం-భద్రాచలం జాతీయ రహదారిపై జగన్నాథపురం గ్రామం వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు దిష్టిబొమ్మను దహనం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా భువనసుందర్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు అందుతున్న ఇందిరమ్మ ఇళ్ల వంటి కార్యక్రమాలను చూసి బీఆర్ఎస్ నాయకులు అసహనంతో విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.రాష్ట్ర శాసనసభ స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాత మధు చేసిన వ్యాఖ్యలు సమాజం తలదించుకునేలా ఉన్నాయని,ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వ్యక్తుల పట్ల గౌరవం పాటించాలని అన్నారు.బీఆర్ఎస్ నాయకులకు దళితులు,గిరిజనులు సహా అన్ని వర్గాల ప్రజల పట్ల గౌరవభావం ఉంటే ఇటువంటి అసభ్య వ్యాఖ్యలు చేసేవారు కాదని విమర్శించారు.అలాగే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీశ్ రావు చేపడుతున్న నిరసనల తీరు కూడా ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉందని,అధికారులు పట్ల దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాత మధును ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించడంతో పాటు ఆరు సంవత్సరాల పాటు ప్రజాప్రతినిధి పదవులకు అనర్హుడిగా ప్రకటించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సోములగూడెం,జగన్నాథపురం గ్రామాల సర్పంచులు తేనె సునీత,బానోత్ అనిత,నాయకులు నరేష్, బాలాజీ,ఆర్టీఏ సభ్యుడు జోషి,మాజీ జడ్పీటీసీ నందా నాయక్,పెద్దమ్మగుడి మాజీ చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మాజీ డైరెక్టర్ పాపారావు,జగన్నాథపురం వైస్ సర్పంచ్,సత్యరెడ్డి,కృష్ణారెడ్డి,కువరాం, ప్రసాద్‌రావు,ప్రసాద్,రామిరెడ్డి,వార్డు సభ్యులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హామీల అమలుకై సెప్టెంబర్ 10న ఛలో హైదరాబాద్

**-ఉద్యోగులు,పెన్షనర్లు భారీగా తరలిరావాలి**

మరిపెడ,సెప్టెంబర్8,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు,పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ తెలంగాణ ఎంప్లాయిస్(టీజీఈజేఏసీ)ఆధ్వర్యంలో ఈ నెల 10న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న ఉద్యోగుల హక్కుల సాధన సభను విజయవంతం చేయాలని టీజీఈజేఏసీ అడిషనల్ సెక్రటరీ జనరల్ కీసర రమేష్ రెడ్డి పిలుపునిచ్చారు.ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల న్యాయమైన హక్కులు, డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17.20.23నుంచి అమలయ్యేలా పెరిగిన ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటమే మార్గమని, ప్రతి ఉద్యోగి, ఉపాధ్యాయుడు, పెన్షనర్ ఈ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కీసర రమేష్ రెడ్డి కోరారు టీజీఈజేఏసీ నాయకులు జనార్ధన చారి, లింగాల మహేష్ గౌడ్, అర్జున్, దేవులా, మురళీకృష్ణ, లెనిన్,సురేష్, సోమ్లా, వెంకటేశ్వరరావు,మంగూ, ాావు,సారయ్య, లాల్‌చంద్,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్8,ప్రభాతవార్త:




ఈ నెల 10న తలపెట్టిన ఛలో హైద్రాబాద్‌ను విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు గణపురం బిక్షపతి పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక కంకరబోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై దాదాపు మూడు సంవత్సరాలైనా ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం పిఆర్సి నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని,పెండింగ్‌లో ఉన్న ఆరు డిఏలను వెంటనే మంజూరు చేయాలని, ఎంప్లాయిస్ కాంట్రిబ్యూటరీ హెల్త్ స్కీం సక్రమంగా అమలు చేయాలని,పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని,సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్‌ను యధాతథంగా పునరుద్ధరించాలన్నారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సారెడ్డి రామలింగారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలోతు కోట్యా నాయక్,నాయకులు గన్నోజు ప్రసాద్,శేరి సోమయ్య, రమ, తిరుమలయ్య, శ్రీనివాస్,నాగరాజు, ప్రసాద్, శకుంతల, సునీత,నిర్మల,నాగరాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

చిన్నగూడూరు,సెప్టెంబర్8,ప్రభాతవార్త:



గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అన్నారు. మంగళవారం చిన్నగూడూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామ్ సింగ్,యువ నాయకుడు రవిచంద్ర,దారా సింగ్,మంగపతి రావు, చెన్నారెడ్డి, మురళి,సురేష్,శ్రీరాములు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నానో యూరియాపై అవగాహన

చిన్నగూడూరు,సెప్టెంబర్8,ప్రభాతవార్త:

నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉగ్గంపల్లి గ్రామంలో నానో యూరియా డెమోన్స్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంటలకు నానో యూరియాను సరైన పద్ధతిలో వినియోగించే విధానాన్ని రైతులకు ప్రత్యక్షంగా ప్రదర్శించారు. మండల వ్యవసాయ అధికారి భాస్కర్,ఏఈవో శిరీష పాల్గొని రైతులకు నానో యూరియా వినియోగం, పిచికారీ విధానం ,మోతాదు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. నానో యూరియాను శాస్త్రీయ సూచనల మేరకు వినియోగించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు రాజ్యు,నగ్య,ఉకా,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగారంలో ఘనంగా కోరం కనకయ్య జన్మదిన వేడుకలు

బయ్యారం,ప్రభాతవార్త,సెప్టెంబర్8:

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలను సింగారం పంచాయతీలో సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల సమక్షంలో ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కనకన్న ప్రజాసేవలో మరెన్నో సంవత్స రాలు కొనసాగాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు.